వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 20, అక్టోబర్, 2022
16 పేజీలు

## ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేయూ రిజిస్ట్రార్



16లో..

# సరిహద్దుల్లో మావోయిస్టుల అలజడి



- ఒకవైపు పోలీసు బాసులు గాలిస్తుండగా మరోవైపున అగ్రనేతల సభ
- ఆరుగురు మావోలు పట్టుబడి ఆరు రోజులు కాక ముందే మళ్ళీ అలజడి
- గోదావరి దాటి ఏజెన్సీ అడవుల్లోకి అగ్రనేతలు
- కొత్తగా రాష్ట్ర కార్యవర్గం కోసం కార్యాచరణ రూపకల్పన
- రాష్ట్ర కమిటీలో కార్యదర్శి కోసం ఇద్దరి పేర్లు తెరపైకి
- ఉలిక్కిపడుతున్న ఏజెన్సీ గ్రామ ప్రజలు

తాడ్వాయి, ప్రభాతవార్త : తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో మావోయిస్టులు అలజడి సృష్టించినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచరం మేరకు ఛత్తీస్‌గఢ్ నుంచి గోదావరి దాటి దండకారణ్యంలోకి ప్రవేశించినట్లు తెలిసింది. ఇటీవల కాలంలో 15 రోజుల క్రితమే అగ్రనేతలకు విష జ్వరాలు ప్రబలి వైద్యం కోసం ఉమ్మడి వరంగల్‌కు వచ్చిన ఆరుగురిని పోలీసుల పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ సంఘటనతో ఉమ్మడి వరంగల్ నగరానికి అగ్రనేతలు రావడం, పట్టుబడడం సంచలనం అయింది. ఈ సంఘటన జరిగి నెల దాటక ముందే మరికొందరు అగ్రనేతలు సరిహద్దు ప్రాంతానికి వచ్చి సభ నిర్వాహించినట్లు డివిజన్ కమిటీలతో సమాలోచన చేసినట్లు సమాచారం.

2 లో..

# తెలంగాణలో మావోయిస్టులను నియంత్రిస్తాం



వెంకటాపురం(నూగూరు), ప్రభాతవార్త: ఏజెన్సీ పరిధిలో రెండోసారి తెలంగాణ డిజిపి ముదిరెడ్డి మహేందర్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని పూసుగుప్పలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అక్కడ నుంచి ములుగు జిల్లా వెంటాపురం మండలానికి ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకున్నారు. అనంతరం అయన నేరుగా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.



- ఏజెన్సీలో డిజిపి మహేందర్‌రెడ్డి పర్యటన
- తెలంగాణలో వారి ఆటలు సాగవు
- అగ్రనేతలు తెలంగాణవారే వారు లొంగిపోండి
- తెలంగాణలో పూర్తిస్థాయిలో నియంత్రణలో ఉంచాం
- ఏజెన్సీ పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు

## చెత్తను వేరు చేయడంలో నగర వాసుల భాగస్వామ్యం



16 లో..

సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ...

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీడీఎంఏ

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్ తడి పొడి చెత్తను వేరు చేయడంలో నగర వాసులను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందని సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. బుధవారం రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



16 లో..

గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త: మానసిక ఉల్లాసం, స్నేహభావం పెరగడానికి క్రీడలు మరింత దోహదపడుతాయని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తహశీల్దార్ ఈ.రాము, ఎస్సై జాటోత్ వెంకన్న అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు

## అంగన్‌వాడీ సెంటర్‌లో పుట్టిన రోజు వేడుకలు

*కోల్‌బెల్ట్, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని సుభాస్‌కాలనీ 17వ వార్డులో బుధవారం అంగన్‌వాడీ సెంటర్‌లో కౌశిక్‌తేజ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వం అందించే పౌష్టికాహారంను పంపిణీ చేయగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ టీచర్ చిగురు రమాదేవి పాల్గొన్నారు.

## క్లీన్ ఇండియాతో ఆరోగ్యవంతమైన సమాజం

### ప్రొఫెసర్ తాటికొండ రమేష్

*వరంగల్ అక్టోబర్ 20 ప్రభాతవార్త :*



క్లీన్ ఇండియా 2.0 ప్రోగ్రాం లో భాంగాగ ఏవీవీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన క్లీన్ ఇండియా ప్రోగ్రాం లో పాల్గొని ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ ఆరికట్టడం వినీత్ వినూత్నరీతిలో ప్లాస్టిక్స్ తో తయారు చేయబడిన నో ప్లాస్టిక్ అక్షరాలతో అవగాహన కల్పించి హన్మకొండ బస్టాండ్ జవహర్లాల్ నెహ్రు స్టేడియం లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ రీజనల్ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ అండ్ తెలంగాణ స్టేట్ రామకృష్ణ, కాకతీయ యూనివర్సిటి ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ నారాయణలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఉమేష్, సుజిత్, నగేష్,సాకేత్, ఆదిత్య, కార్తికేయ విద్య, వినయ్, వరుణ్, అభినవ్, శశాంక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

*ఏటూరు నాగారం,అక్టోబర్ 19,ప్రభాతవార్త:*

మంగల కేంద్రానికి పర్వతాల రోజా (26), భర్త చిన్న లాలయ్య బధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. కుటుంభీకులు తెలిపిన వివరాల ప్రకారం రోజా మానసిక పరిస్థితి బాగోలేనందున ఆత్మహత్యకు వడి కట్టినట్లు తెలిపారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## మహాసభకు కల్లుగీత కార్మికులు

*పెద్దవంగర,అక్టోబర్ 19,ప్రభాతవార్త*



యాదిగిగుట్ట పట్టణంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభకు మండలంలోని కల్లుగీత కార్మిక నాయకులు మండల అధ్యక్షుడు అనపురం రవి ఆధ్వర్యంలో భారిగా బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కారిచాలని డిమాండ్ చేశారు.ప్రతి కార్మిక కుటుంబానికి గీతన్నబంధు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోఅనపురం మొగిలి,సతిష్,వెంకన్న ఎల్లగౌడ్, సోమేద్రి, క్రిష్ణ,కోయ్యడి రాజు,యాకయ్య, లక్ష్మీనారయణ, కమాలాకర్, మధర్,అంజయ్య, హరిష్,రాములు,సైదులు,వెంకన్న గౌడ్‌లు తదితరులు ఉన్నారు.

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మెట్టుకొండ లక్ష్మి

*భూపాలపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మెట్టుకొండ లక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా క్యాతం విజయ ఎన్నికయ్యారు. ఈ నియా మకంకు సహకరించిన రాష్ట్ర అద్యక్షు రాలు జయలక్ష్మి, సీఐటియు రాష్ట్ర నాయకులు బందు సాయిలు, జిల్లా అద్యక్ష, కార్యదర్శులు కంపేటి రాజ య్య, చెన్నూరి రమేష్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యల సాధనకు తన వంతు కృషి చేస్తామని వెల్లడించారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్దర్యంలో స్వచ్ఛత కార్యక్రమం

*మామునూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*




నగరంలోని 43వ డివిజన్ ప్రాంతంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్దర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. బుదవారం మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల మామునూర్ కెవిపి ఆద్వర్యంలో స్వచ్ఛత అభ్యాన్2.0 పై విధ్యార్ధులకు అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కెవికె కోఆర్డినేటర్ డా.ఎన్ రాజన్న ప్రారంబించి అనంతరం ఆయన మాట్లాడుతు స్వచ్ఛత అభియాన్ ప్రోగ్రాం 2014లో మొదటి విడుత, 2021లో రెండవ విడత 2025వరకు నడుస్తదని విధ్యార్ధులకు తెలియజేశారు. అక్టోబర్ మాసంలో వివిద గ్రామాలలో పరిసర పరిశుభ్రత పై అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తచెదారంతో వర్మి కంఫోస్టు చేసి ఆదాయ వనరులను నెంచుకోవచ్చని వివరించారు. అనంతరం డా.అరుణ జ్యోతి హోమ్ సైంటిస్ట్ మాట్లాడుతు విధ్యార్ధులు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత మన చేతును ఎలా కడుక్కోవాలో స్వయంగా చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా.శ్యాం ప్రసాద్, డా.సౌమ్య, జ్యోతిబావుపూలే ఐనవోలు గురుకుల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రాఘవేంద్ర చారి, ఉపాధ్యాయులు అనిల్, స్వేత, అనిత, పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి

*పెద్దవంగర,అక్టోబర్ 19,ప్రభాతవార్త*



మండలంలోని పాఠశాలలో మౌలిక సుదుపాయాలు పెంపుదలతోపాటు విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ,క్వాలిటి ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ మహాంకాళి బుచ్చయ్య అన్నారు.బుధవారం మండలంలోని చిట్యాల ప్రభుత్వ పాఠశాలను తొలిమెట్టులో భాగంగా సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు,ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠ్యప్రణాళిక రూపోందించుకొని విద్యార్థులకు బోధించాలని,విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన జరగాలన్నారు.తొలిమెట్టు కార్యక్రమం కింద తరగతి సమయం పోడిగింపు, విద్యార్థులను భాగస్వాములను చేస్తూ పాఠాలు బోధించడం ,ప్రతి నెల బాల సభలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌పి ప్రవీణ్, ప్రధానోపాధ్యాయుడు నరేష్,చింతల సురేష్,రాయలు, అంజనేయులు, వధు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గ్రంథాలయం ఛైర్మన్‌ను సన్మానించిన మాడ్గుల

*ములుగు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా ఎన్నికైన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్‌ను డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, రైతుబంధు సమితి ములుగు జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్యలు బుధవారం శాలువా కప్పి, పూల గుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు కో ఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, లకావత్ మమత చందూలాల్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

*చిట్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు. మండలంలోని జడల్‌పేట గ్రామ శివారులో స్థానిక పోలీసులు వాహానాల తనిఖీ చేపట్టగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మండలంలోని కొత్తపల్లి, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన తుపాకుల సిద్దూ, సుంకర ప్రశాంత్‌రెడ్డి, బొందిగల కుమార్‌లు ట్రాక్టర్‌ల ద్వారా ఇసుక సరఫరా చేస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని వెల్లడించారు.

## క్రీడా కారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి లక్ష్యాలను సాధించాలి: పీవో

*ఏటూరు నాగారం, అక్టోబర్న 19,ప్రభాతవార్త:*

క్రీడా కారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి లక్ష్యాలను సాధించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ అన్నారు. స్థానిక కొమరం భీం స్టేడియంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలలో భాగంగా రెండవ రోజైన బుధవారం బుధవారం పీవో అంకిత్ 2 కె రన్‌ను జెండా ఊపి ప్రారభించారు. అనంతరం జరిగిన పలు క్రీడలను ఆయన వీక్షించారు. ఈ క్రీడలలో భాగంగా వాలీ బాల్, కబడ్డి, టెన్నిక్వాయిట్, ఖో ,..ఖో, అథ్లెటిక్స్‌లో భాగంగా లాంగ్ జంప్, హై జంప్, 100, 200 మీటర్ల పరుగు పందాలు, షార్ట్‌ఫుట్, డిస్క్‌త్రో క్రీడలను నిర్వహించారు. కబడ్డీ అండర్ 14 విభాగంలో ఉట్నూరు ఐటీడీపై ఏటూర్‌నాగారం ఐటీడీఏ క్రీడాకారులు గెలుపొందారు. వాలీబాల్ అండర్ 17 విభాగంలో ప్లేన్ ఏరియా 1(జోన్ 5) పై ఏటూర్‌నాగారం క్రీడా కారులు గెలుపొందారు. కబడ్డి అండర్ 17 బాలికల విభాగంలో ఉట్నూరు జోన్ 3 పై ఐటీడీఏ భద్రాచలం క్రీడా కారులు గెలుపొందారు. కబడ్డి అండర్ 14 విభాగంలో ప్లేన్ ఏరియా జోన్ పై ఐటీడీఏ ఏటూర్‌నాగారం గెలుపొందింది. అండర్ 14 బాలికల ఖో .. ఖో విభాగంలో ఉట్నూరు పై ప్లేన్ ఏరియా జోన్ 2 గెలుపొందింది. ఈ కార్యక్రమంలో డీడీలు పోచం, మంకిడి ఎర్రయ్య, ఏటీడీఓ దేశీరామ్, జెహిరుద్దీన్, ఏపీఎంఓ శ్రీరాములు, రవీంధర్, ఐటీడీఏ సిబ్బంది, పీఈటీలు, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*పెద్దవంగర,అక్టోబర్ 19,ప్రభాతవార్త*



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఆటో యూనియన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దూదేకుల సైదులు, ఉపాధ్యాక్షుడిగా కేశబోయిన రామ రాజు, కోశాధికారిగా గుగులోతు రవినాయక్‌లను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఈ కార్యక్రమంలో సభ్యులు సాయిలు, స్వామి, రాజు,కిష్టపరాం, సురేష్, శంకర్,సునిల్, సోమ్లా నాయక్,సుజా, కవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ సేవలకు అంతరాయం



## అందుబాటులో లేని అంబులెన్స్

## అత్యవసర సమయంలో ప్రజలకు తప్పని తిప్పలు

**కరకగూడెం,ప్రభాతవార్తః**
అత్యవసర సమయంలో నిమిషాల్లో ఘటనా స్థాలంలో ఉండే 108కి ఆపద వచ్చింది. ఇంజన్ మరమ్మతులకు వెళ్లి వారాలు గడుస్తున్నా అందుబాటులోకి రాలేదు. దీంతో మండల ప్రజలకు అంబులెన్స్ సేవలు నిలిచి పోయాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నవారికి పరిస్థితి చెప్పనవసరం లేదు. ప్రమాదం జరిగినప్పుడు 5 నిమిషాల్లోనే ఘటనా స్థాలానికి కుయ్..కుయ్..మంటూ వచ్చే 108 సేవలు అధికారులు నిర్లక్ష్యంతో ప్రజలకు సమయానికి అందడం లేదు. ప్రమాదం జరిగినప్పుడు పక్క మండలానికి చెందిన 108 వస్తున్నప్పటికీ సమయానికి రావడం లేదని ప్రజలు అంటున్నారు.

**మున్నాళ్ల ముచ్చటే**

రాష్ట్ర ప్రభుత్వం 2019లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండలానికి 108 అంబులెన్స్ ను కేటాయించారు.

కరకగూడెం మండలం ఏర్పడ్డాక చాలా కాలానికి 108 వాహనం ఇచ్చారు.అది పాత అంబులెన్స్ కావడంతో మొదటి నుంచే రిపేర్లు చేయించడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది.అత్యవర సమయాల్లో అంబులెన్స్ అందుబాటులో ఉంటుందనుకున్న వారి ఆనందం మూన్నాళ్ల ముచ్చటగానే మారింది.

**అత్యవసర సేవలకు అంతరాయం**

అత్యవసర సమయంలో 108 కాల్ సెంటర్‌కి డయిల్ చేస్తే అంబులెన్స్ వస్తుందని తెలియజేస్నున్నారు.పక్క మండలం పినపాక నుంచి మండల కేంద్రానికి 20 కిలో మీటర్లు,మారుమూల గ్రామలకు 30 కిలో మీటర్లు దూరం ఉండడంతో సమయానికి అంబులేన్స్ చేరుకోలేక పోవడం ఒక్కోసారి వాహనం అందుబాటులో లేక పోయే సరికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారలు ప్రజా ప్రతినిధులు స్పందించి 108 కు వెంటనే మరమ్మత్తులు చేయంచాలని ప్రజలు కోరుతున్నారు..వివరణ కోసం సంభదిత అధికారులకు కాల్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది..

## ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా మార్చాలీ

*సంగెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త*




ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనారోగ్యాలను ప్రారద్రోళడానికి ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా మార్చాలని సంగెం గ్రామ సర్పంచ్ గుండేటి బాబు, సూచించారు. సంగెం మండల కేంద్రంలో బుధవారం కృష్ణవేణి గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ క్లీన్ ఇండియా కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండేటి బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ వీధి పరిసరాలను పరిశీలించి వీధుల్లో నిరుపయోగంగా పడేసిన ప్లాస్టిక్ బాటిల్స్ కవర్లు వివిధ రకాల ప్లాస్టిక్ కవర్లను తీసివేస్తూ మండల సెంటర్‌లోని వీధుల్లోనూ క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబు మాట్లాడుతూ గ్రామ వీధులను అపరిశుభ్రత గావించవద్దని ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు పూర్తిగా తగ్గించాలని వీది రోడ్లపై విచ్చల విడిగా చెత్త ప్లాస్టిక్ కవర్లు బాటిల్లు వేయకూడదని వీటివల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని వ్యాధుల నివారణ కోసం గ్రామ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకొని ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా మార్చడానికి గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, ఏపీఎం డి. కిషన్, సంగెం గ్రామ కార్యదర్శి రవి, చింతలపల్లి కార్యదర్శి రాజ్‌కుమార్, డీఆర్‌డీప సీసీ బొజ్జ సురేష్, వీఓప విజయ, వీఓ అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శులు, అనూష, భవాని నిర్మల, వివిధ మహిళా సంఘాల లీడర్లు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నందుల రేవుకు.. 'దారి' చూపించరూ..




**-శిథిలావస్థలో దుమ్ముగూడెం నందులరేవు రహదారి**

**-కార్తీకమాసం పూజలకు సరైన మార్గం లేక భక్తులకు అవస్థలు**

**-అలనా పాలనా నోచుకోని నందీశ్వరస్వామి దేవాలయం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం గ్రామంలోని పవిత్ర గోదావరి నదీతీరం వద్ద ఎంతో ప్రసిద్ధిగాంచిన నందీశ్వర స్వామి వారి దేవాలయం ఆలనా పాలనా కరువై శిథిలావస్థకు చేరుకుంది. ఎంతో ఘనచరిత్ర కలిగిన దుమ్ముగూడెం గ్రామానికి చెందిన పూర్వీకులు శ్రీసీతాఆత్మారాముని దేవాలయం నుండి గోదావరి రేవుకు వెళ్ళే ప్రాంతం గోదావరి ఒడ్డున నందీశ్వర ఆలయాన్ని నిర్మించారు. అప్పటి నుండి ఆ గోదావరి రేవుకు నందులరేవుగా నామకరణం చేసి నందీశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించేవారు. కాలక్రమేణా దుమ్ముగూడెం గ్రామం గత వైభవాన్ని కోల్పోవడంతో నందీశ్వర ఆలయానికి ఆలపా పాలనా కరువై శిథిలావస్థకు చేరుకుంది. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు నందుల రేవు ద్వారా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అక్కడ ఉన్న నందీశ్వరదేవాలయం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహిస్తుంటారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ నందులరేవుకు వెళ్ళేమార్గం శిథిలావస్థకు చేరి పిచ్చిమొక్కలు, రహదారి బురదమయం, గోదావరి మెట్లు శిథిలావస్థకు చేరుకోవడం, నందీశ్వర ఆలయానికి



చేరుకోవడానికి వెళ్ళే గోదావరి ఘట్టు మార్గం అతిప్రమాదకరంగా తయారయ్యాయి. ఆ మార్గంలో వెళ్ళాలంటే మహిళా భక్తులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్తీకమాసంలో తెల్లవారుజామును సుమారు 2,3 గంటల సమయంలో గోదావరిలోని పుణ్యస్నానాలను ఆచరించి ఈ నందీశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించేందుకు నందులరేవుకు వెళ్ళే రహదారిని శుభ్రపరచాలని, గోదావరి గట్టు నయిడి నందీశ్వర ఆలయం నుండి దిగే మార్గంలో మెట్ల మార్గాన్ని నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. అలాగే నందులరేవుకు వెళ్ళే మార్గంలో వీధి దీపాలను కూడా ఏర్పాటు చేసి భక్తులు పూజలు నిర్వహించేందుకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు. ఎంతో చరిత్ర గలిగిన నందీశ్వర దేవాలయంపై ఉన్న రేకుల షెట్టు కూడా ఇటీవల వచ్చిన గాలిదుమారానికి కింద పడిపోయింది. గతంలో గ్రామస్తులు, భక్తులు ఈ దేవాలయం యొక్క ఆలనా, పాలనా చూసుకునేవారు. గత కొంతకాలంగా నందీశ్వర ఆలయం, ఆలయానికి వెళ్ళే మార్గం శిథిలావస్థకు చేరుకుంది. గతంలో నిర్వహించిన గోదావరి పుష్కరాలకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ నందీశ్వర ఆలయంకు వెళ్ళే మార్గంలో పుష్కర ఘాట్‌ల నిర్మాణానికి గోదావరి గట్టుకు మొట్ల మార్గాన్ని నిర్మించారు. ఆ నిర్మాణాలు ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో మెట్లు పడిగిపోయి రాత్రి సమయంలో గోదావరి స్నానాలకు వెళ్ళే భక్తులు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. గ్రామపంచాయతీ అధికారులు కానీ, భక్తులు కానీ, దేవాదాయ శాఖ అధికారులు కానీ స్పందించి గోదావరి పుణ్యస్నానాలకు వెళ్ళే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా నందులరేవు మార్గాన్ని నిర్మించాలని, మెట్ల మార్గాన్ని కూడా పునఃరుద్దరించాలని పలువురు భక్తులు కోరుకుంటున్నారు.





## పద్మశాలి సంఘం ధర్మసాగర్ మండల అధ్యక్షునిగా గుర్రపు ప్రసాద్ నేత

*ధర్మసాగర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



పద్మశాలి కులస్తులందరూ ఐకమత్యంతో కలిసి ఉన్నపుడే రాజకీయంగా, సామాజిక పరంగా న్యాయం జరుగుతుందని హన్మకొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య అన్నారు. ప్రభుత్వాలు నూలు పరిశ్రమపై జీఎస్టీని తొలగించాలని, పద్మశాలి బంద్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ధర్మసాగర్ మండల పద్మశాలి సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండల అధ్యక్షులుగా గుర్రపు ప్రసాద్ నేత, ఉపాధ్యక్షులుగా మండల రాజ్‌కుమర్, అమంచ రవీందర్, పొట్టబత్తిని రమేష్, ప్రధానకార్యదర్శిగా అమంచ కుమార్, సహాయ కార్యదర్శిగా మంద చంద్రమౌళి, కోశాధికారిగా సదన్ రాజ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశికంటి రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రపు రమేశ్వర్ రావు, ధర్మసాగర్ గ్రామశాఖ అధ్యక్షులు ఇనుగాల మల్లేశం, కార్యదర్శి వలుపదాసు వెంకట్రాజం, గ్రామ యూత్ అధ్యక్షులు గుర్రపు వినేష్, రాజేష్, ఇనుగాల రాజు, చిలువేరు లక్ష్మణ్, గుర్రపు రంజిత్, శ్రీరాముల సత్యనారాయణ, అంకం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కార్పోరేటర్ గందె కల్పన నవీన్

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం26వ డివిజన్‌కు చెందిన



ప్రముఖ వ్యాపారవేత్త దొమ్మటి దుర్గ మల్లేశం మనుమరాలు శ్రేయ మొదటి పుట్టిన రోజు వేడుకలు ఆత్మీయులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధుల మధ్య ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ విచ్చేసి చిన్నారికి నూతన వస్త్రాలు, సువర్ణ ఆభరణం బహూకరించి చిన్నారిని కల్పన నవీన్ దంపతులు ఆత్మీయంగా ఆశీర్వదించడం జరిగింది. దొమ్మడి సంతోష్ గౌడ్ సారిక, 26వ డివిజన్ కార్పోరేటర్ బాలిన సురేష్, బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు చింతాకుల సునీల్ కుమార్, గోపాల్ నవీన్ రాజ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం విద్యార్థుల స్వచ్ఛభారత్

*నయీమ్ నగర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:*



హన్మకొండ కిషన్‌పురలోని చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయంలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా 2.0స్వచ్ఛభారత్ 2022 కార్యక్రమం హన్మకొండ జిల్లా బస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జాతీయ సేవాపథకం రీజినల్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ నగరాలను చెత్తరహితంగా మార్చడమే స్వచ్ఛభారత్ లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్క వాలంటీర్ 1.5కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి మున్సిపాలిటీ కార్పోరేషన్ వారికి అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.రవీందర్, డీన్, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ జి.శంకర్‌లింగం, ఓఎస్‌డీ డాక్టర్ కె.వీరవెంకటయ్య, ఎన్ఎస్ఎస్ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి.గోపినాథ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇ.అరవింద్, జి.దివ్యరాణి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ గాదె రాంబాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనా న్నరు.

# ప్లాస్టిక్‌పై ప్రజలకు అవగాహన పెంపొందించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు19, ప్రభాతవార్త:*



ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు స్పష్టమైన అవగాహనను పెంపొందించడానికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించుటకు జాతీయ సేవాపథకం విభాగం విద్యార్థులు ఎక్కువగా కృషి చేయాలని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. బుధవారం కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్లాస్టిక్ రహిత సమాజం అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆనవాళ్లు తల్లిపాలలో కూడా కనపడుతున్నట్లు ఇటీవల జరిపిన పరిశోధనల వల్ల తెలిసిందని, అంటే ప్లాస్టిక్ మనకు తెలియకుండానే మనం తీసుకునే ఆహారంతోపాటుగా ప్లాస్టిక్ అవశేషాలు కూడా మానవ శరీరంలోనికి ప్రవేశిస్తున్నాయని, ఇది ఎంతో ప్రమాదకరం కాబట్టి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆయన అన్నారు. ప్రజలకు ప్లాస్టిక్ వల్ల కలిగే ప్రమాదం పూర్తిగా అవగాహన పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నగరంలో వాడవాడలా తిరిగి ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేడీసీ విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ అధికారులు, డాక్టర్ సంజీవయ్య, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా పోడు చేస్తున్న వ్యక్తిపై కేసు

*మల్హార్‌రావు, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని చిగురుపల్లికి చెందిన పొట్ల శ్రీను గ్రామ శివారులోని అటవీ భూముల్లో నూతనంగా అక్రమంగా పోడు చేయగా డిప్యూటీ రేంజర్ కొమురయ్య, సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పొట్ల శ్రీనుపై ఫారెస్ట్ యాక్టు కింద అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని కోర్టులో రిమాండ్ చేయగా 15రోజులు జైలు శిక్ష విధించినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. అటవీ అధికారులు మాట్లాడుతూ..మండలంలో ఎవరైనా నూతనంగా పోడు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# తల్లిని కోల్పోయినా చదువుల తల్లికి ఘనంగా సన్మానం

*కొత్తగూడ అక్టోబర్ 19 ప్రభాతవార్త*



గంగారం కస్తూర్బాపాఠశాలలో 10/10జీపీఏ సాధించిన శ్రీజ ఇడుపులపాడ త్రిబుల్‌ఐటీలో సీటు సాధించిడం చిన్నతనంలోనే తల్లి కోల్పోయిన శ్రీజ పట్టుదలతో ఎంతోమంది తల్లుల పిల్లల భవిష్యత్‌కు ఆదర్శంగా నిలిచిన శ్రీజకు కొత్తగూడ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన నాలి ఎల్లమ్మ,మల్లయ్య మనుమరాలు రాధారపు శ్రీజ గంగారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో చదువుకొని పదోతరగతిలో 10/10 జీపీఏ సాధించి ప్రతిభకబర్చిన శ్రీజకు యాదవ సంఘం సభ్యులు కొత్తగూడ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించి అభినంధనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణుయాదవ్,జీఎంపిఎస్ మండల అధ్యక్షులు గజ్జి రాములు,బీజేపి మండల కార్యదర్శి తోటకూరి మధు,సాధిరెడ్డిపల్లి ఎంపీటీసీ స్వప్నలింగన్న,యూత్ అధ్యక్షులు తాడిపత్రి రాజు,వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షులు ముడిగె సంతోష్,సిరబోయిన శ్రీను,సుకరబోయిన కుమారస్వామి,జున్ను అశోక్,కొమ్మణబోయిన వెంకన్న,నక్క సాంబయ్య,మిరాల కట్టయ్య,ఉడత వెంకన్న,జిట్టి గట్టయ్య,ఆవుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యు మహాసభల ఆహ్వానసంఘం పోస్టర్ల ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 19, ప్రభాతవార్త:*



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం(పీడీఎస్‌యు) తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వానసంఘం అధ్యక్షులు కేయూ రిటైర్డు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే కాకతీయ యూనివర్శిటీ మొదటి గేటు వద్ద ఆహ్వానసంఘం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులపై విద్యార్థులు ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని, సమాజంలో జరుగుతున్న పెడదోరణులపట్ల శాస్త్రీయ ధృక్పథాన్ని అలవర్చుకుని సమాజ అధ్యయాన్ని కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఈడంపాక విజయ్‌కన్నా, జిల్లాప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, గ్రేటర్ వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులు రాచకొండ రంజిత్,బుస్సు శివ, కేయూ కార్యదర్శి కామగోని శ్రావణ్, అర్జున్, వంశీ, రాము, మహేష్, కార్తిక్ పాల్గొన్నారు.

# మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

*గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:*

గత కొన్ని రోజుల నుండి భార్యభర్తల మధ్య తగాదాల కారణంగా మనస్థాపానికి గురై యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాధ సంఘటన మండల కేంద్రంలో బుధవారం జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన యువకుడు ఏర్పుల మహర్షి(30) 11సంవత్సరాల క్రితం మండల పరిధి వెంకటాపురం గ్రామానికి చెందిన జ్యోతిని కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి కుమార్తె జన్మించింది. సజావుగా సాగిన సంసారం గత కొంతకాలంగా భార్యభర్తలు గొడవలు పడుతుండగా భార్య జ్యోతి తన పుట్టింటికి వెళ్ళిపోయిందని, కొన్ని రోజుల క్రితం భార్యను తీసుకరావడం కోసం అత్తవారింటి వెళ్ళగా అత్తమామ, భార్య, వదిన,లు కలిసి దాఢిచేయగా అవమానంగా భావించి మనస్థాపం చెంది బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకొని ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి సహోదరుడు రాహుల్ అందించిన ఫిర్యాదు మేరకు మృతుడి అత్తమామ, భార్య, వదిన,ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.




# ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.గంగాసాగర్‌కి ఘన సన్మానం

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన పిల్లల డాక్టర్ గంగాసాగర్‌ను మెట్‌పల్లి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ గాజంగి సుదర్శన్, సభ్యులు బండారి విజయ్ కృష్ణ, చిలివేరి శ్రీనివాస్, సాగర్ సామర్ల గోవర్ధన్, దొంతుల లక్ష్మన్, గాజంగి రామకృష్ణ, జోగ రఘురాం, మామిడి శ్రీనివాస్, మురికి దయాకర్, దొంతుల శ్రీనివాస్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

**పలువురి సన్మానం....**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన వెంకటేశ్వర పిల్లల హాస్పిటల్ డాక్టర్ గంగాసాగర్‌ను, సెక్యూరిటిగా ఎన్నికైన అన్నమయ్య హాస్పిటల్ డా.వెంకట్‌రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా బుధవారం ఆర్ఎంపి డా.శ్యామ్‌సురేష్, వినోద్, కిషోర్, రాకేష్, రాజులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# మనుగోడులో టిఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు ఆదేశాల మేరకు నియోజక వర్గంలోని పుట్టపాక గ్రామంలో మెట్‌పల్లి టిఆర్ఎస శ్రేణులు బుధవారం ఇంటింటికి వెళ్ళి టిఆర్ఎస్‌కు ఓటు వేయాలని బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపాక గ్రామ 5వవార్డు ఇంచార్జి మార్గం గంగాధర్, జోకు శ్రీకాంత్, జోకు చిరంజీవి, కర్నాటి కిరణ్, నోముల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చిట్టాపూర్‌లో క్షయ నిర్ధారణ శిబిరం

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో క్షయ నిర్ధారణ శిబిరం బుధవారం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో టిబి గురించి అవగాహన కల్పించి క్షయ లక్షణాలు ఉన్న వారి నుండి 20 తెమడ నమునాలను సేకరించి మెట్‌పల్లి ఆసుపత్రిలోని ట్రూ నాట్ మిషన్‌కి పంపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయబు, మల్లాపూర్ మెడికల్ ఆఫీసర్ డా.రాకేష, జిల్లా టిబి కో ఆర్డినేటర్ హరీష్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, టిబి సూపర్‌వైజర్ ఆంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుని హఠాన్మరణం

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు చింతల సదానందం (45) బుధవారం హఠాన్మరణం చెందారు. గ్రామంలోనే గృహ నిర్మాణం చేస్తున్న క్రమంలో ఛాతి భాగంలో ఒక్కసారిగా నొప్పి రావడంతో హుటాహుటిన పెద్దపల్లి ఆసుపత్రికి తరలించేందుకు క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందాడని గ్రామస్థులు తెలిపారు.

# నర్సంపేట వార్త

## కార్యకర్త మృతి పట్ల సంతాపం

*చెన్నారావుపేట అక్టోబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీలో కాంగ్రెస్ కార్యకర్త మృతి పట్ల ఆపార్టీనాయకులు సంతాపం వ్యక్తం చేశారు.కాలనీకి చెందిన దాసరి కొమ్మాలు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ మేరకు ఇవిషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ కాలనీకి చేరుకొని కొమ్మాలు మృత దేహంపై పూలమాల వేసి కుటుంబసభ్యులను పరామర్శించారు.వీరివెంట జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి,నెక్కొండ బ్లాక్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి యాకయ్యగౌడ్ ఉపాధ్యక్షులు భాస్కర్,సదయ్య,రమేష్ యాదవ్,మైనార్టీ సెల్‌అధ్యక్షులు అమిరోధిన్,శ్రావన్‌కుమార్,నర్సు నాయక్ ఉన్నారు.

## ఉప్పరపల్లి పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

*చెన్నారావుపేట అక్టోబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వఉన్నత పాఠశాలలో బుధవారం ఉచిత నేత్ర శిబిరం ఏర్పాటు చేశారు.వరంగల్‌లోని ఇన్నర్‌వీల్‌క్లబ్ సౌజన్యంతో శరత్‌మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరానికి తగిన స్పందన లభించింది.వైద్యులు యాకూబ్ ఆధ్వర్యంలో సుమారు 200 మందికి పరీక్షనిర్వహించారు. ఇందులో 75 మందికి కంటి అద్దాలు ఉచితంగా అందించారు.అలాగే 25 మందికి శస్త్రచికిత్సలకు ఎంపికచేయడం జరిగిందని వైద్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు బండారి భార్గవి మాట్లాడుతూ తమ సంస్థ అందిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాలను ప్రజలు వినిమోగించుకోవాలని అన్నారు.ఎంతో ప్రధానమైన నేత్రాలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడంపట్ల పాఠశాల హెచ్‌ఎం ఫ్లోరెన్స్ సంతోసం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సెకరేటరీ సుమన్,సుభద్ర,శ్రావనీ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## యువత విద్యతోనే సాధ్యం

*దుగ్గొండి అక్టోబర్ 19 ప్రభాతవార్త*

యువత విద్యతోనే అన్నిరంగాల్లోసాదించవచ్చని మోపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొపేషనల్స్ అసోసియోషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పులి దేవెందర్ అన్నారు.మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుధవారం మోపా సమావేశం జరిగింది.విద్యా ఉద్యోగ అవకాశాలతోనే జాతి అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పరి శోభన్,దండు కరుణాకర్,తాళ్ళ రవీందర్,దొంతరబోయిన నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ఉషారాణీ మరణం తీరనిలోటు

*నర్సంపేట అక్టోబర్ 19 ప్రభాతవార్త*



డాక్టర్ ఉషారాణీ అకాల మరణం తీరని లోటని మహిళాసంఘాల భాద్యులు అన్నారు.నర్సంపేటకు చెందిన వైద్యురాలు కస్తూర్బాయిమహిళామండలి అధ్యక్షురాలైన డాక్టర్ ఉషారాణీ భద్రీనాధ్ యాత్రలో అకస్మాత్‌గా చాతినొప్పివచ్చి మృతి చెందిన విషయం తెలిసిందే ఈ మేరకు స్థానిక మహిళామండల సంఘం ఆధ్వర్యంలో ఉషారాణీ ఆత్మకు శాంతి చేకూరాలంటూ మౌనం పాటించి శ్రద్దాంజలి ఘటించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఉషారాణీ వైద్య వృత్తిలో ఉంటూనే మరోవైపు సామాజిక సేవలో పాల్గొంటూ ఎంతోమందికి అండగా నిలిచారన్నారు.అలాంటి వ్యక్తి మృతి మహిళాలోకానికి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో మహిళామండలి బాధ్యులు అర్షనపల్లి వినోద,గుడిపుడి అరుణ, నల్ల భారతి,గుర్రపు అరుణ,గన్నోజు జయప్రద, కవిత, శ్యామల, ఉమాదేవి,అన్నపూర్ణా,విజయలక్ష్మి,శిరీషా తదితరులు పాల్గొన్నారు.

## పొదుపుచేయడం అలవర్చుకోవాలి

*దుగ్గొండి అక్టోబర్ 19 ప్రభాతవార్త*



ఒక నెలలో సంపాధించిన సంపాధనను ఒక రోజు పొదుపు చేసుకుంటేనే వృద్యాప్యంలో ఎవరిపైన ఆధారపడకుండా ఆనందంగా జీవించవచ్చని పొదుపుసంఘం అధ్యక్షుడు అనుమాండ్ల ఈశ్వర్‌రెడ్డి అన్నారు.మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఇటీవల బండారి రాజు మృతి చెందాడు,మృతిడి భార్య సంధ్యకు చైతన్య పురుషుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇన్సరెన్స్ రూ.60 అందజేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివ్యక్తి పురుషుల సంఘంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు.ప్రైవేటు వడ్డీతో వారసులవద్దకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న పొదుపు సంఘమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు వీరాచారి,డైరెక్టర్లు కొలిపాక రమేష్, కొమురవెళ్లి,కునూరి అశోక్,నల్గొండ కోటి,కొరం చంద్రమోహన్,కూచన రాజేందర్,ఈదుల గణపతి,తదితరులు పాల్గొన్నారు.

## రైతు పంటఋణాలపై అవగాహన

*దుగ్గొండి అక్టోబర్ 19 ప్రభాతవార్త*

రైతులు సకాలంలో పంటఋణాలు చెల్లించాలని బ్యాంక్ మేనేజర్ వేణుధనంజయ అన్నారు.మండలంలోని పొనకల్ గ్రామంలో బుధవారం రైతులకు పంటఋణాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో లోను చెల్లిస్తే తక్కువ వడ్డి పడుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకున్న ఋణంకు వడ్డీలో రాయితీ ఇస్తుందన్నారు.వ్యవసాయం కోసం పెట్టుబడి క్రింద ప్రైవేటు ఫైనాన్స్‌లో ఎక్కువ వడ్డీ రేటుకు తీసుకున్నవాళ్ళు బ్యాంకులో ఋణం తక్కువ వడ్డీకి తీసుకొని తిరిగి సంవత్సరంలోపు చెల్లించినవారి వడ్డీ భారం తగ్గించుకోవచ్చున్నారు.బంగారు ఆభరణాలపై వ్యవసాయ ఋణ బ్యాంక్ ద్వారా తీసుకొని వడ్డీ భారం తగ్గించుకోవచ్చు అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకాలు జీవన్ జ్యోతి సురక్ష భీమా పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మగాని ఊర్మిళవెంకటేశ్వర్లు,ఎంపీటీసీ బండి జగన్నాధం,ఫీల్డ్ అధికారి భావన,అకౌంటేంట్ ఉషారాణీ,విజేందర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అమర వీరులకు జోహార్లు

*నర్సంపేట అక్టోబర్ 19 ప్రభాతవార్త*




వృత్తిలో భాగంగా అమరులైన పోలీసు అమర వీరులకు జోహార్లని నర్సంపేట ఎసీపి పులి రమేష్ అన్నారు.బుధవారం పోలీసుల అమరవీరుల వారోత్సవాలలో భాగంగా లక్నెపెల్లి గ్రామంలో పోలీసు కళాజాత బృందం వారిచే,అమరులైన పోలీసులను స్మరిస్తూ వారిసేవలను గుర్తు చేస్తూ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అదే విధంగా డయల్ 100,సైబర్‌క్రైమ్,చైల్డ్‌మ్యారేజీలు,రోడ్డు సేఫ్టీ మెజర్స్ గురించి అవగాహన కార్యక్రమం పాటల ద్వారా తెలియచేయడం జరగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపి పులి రమేష్,నర్సంపేట సీఐ మరియు ఎస్సై సురేష్,గ్రామసర్పంచ్ రాంబాబుతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్వచ్ఛభారత్

*పాల్వంచ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య ఆధ్వర్యంలో సిబ్బంది కళాశాల ఆవరణలోని చెత్తా చెదారాన్ని తొలగించారు. ప్రతీ ఒక్కరూ స్వచ్ఛభారత్‌లో పాల్గొనాలని కోరారు. వీరితో పాటు పాల్వంచ మున్సిపల్, నవభారత్ సిబ్బంది స్వచ్ఛభారత్‌లో పాల్గొని చెత్తను ఏరివేశారు.



## సివిల్ డిపార్ట్‌మెంట్‌లో సహపంక్తి భోజనాలు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

సింగరేని కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ 2 ఇంక్లైన్ ఫిల్టర్‌బెడ్‌లో దేవీ నవరాత్రులు ముగింపు సందర్భంగా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని పూజలు చేశారు. సహపంక్తి భోజనాలు ప్రారంభించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, అశోక్, రాజారాం, పిట్ కార్యదర్శి శనిగరపు కుమార్, సత్యనారాయణ, మర్రి శ్రీనివాస్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



# భారత్ జోడో యాత్ర తెలంగాణ అడ్మినిస్ట్రేషన్ కమిటీ చైర్మన్‌గా శ్రీధర్‌బాబు

**అడ్మినిస్ట్రేషన్ కమిటీ చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అదినేత రాహూల్‌గాంధీ కన్యకుమారి నుండి కాశ్మీర్‌వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ఈనెల 23న ప్రవేశించ నుండగా ఈ యాత్రకు తెలంగాణ రాష్ట్రం సరిహద్దుల వరకు కోఆర్డినేషన్‌తో పాటు అడ్మినిస్ట్రేషన్ కమిటీ చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబును నియమించారు. కాగా కర్నాటక రాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జీగా ఉన్న శ్రీధర్‌బాబు ఆ రాష్ట్రంలో రాహూల్ గాంధీ పాద యాత్రను ఆయన దగ్గరుండి చూసు కున్నాడు. అక్కడ పూర్తిస్థాయిలో రాహూల్ గాంధీ భారత్ జోడో యాత్రను విజయ వంతం చేయ టంలో శ్రీధర్‌బాబు చూపిన చొరవను అధిష్టానం దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్రంలో రాహూల్ గాంధీ జోడో యాత్ర పూర్తి అయ్యేవరకు శ్రీధర్ బాబును అడ్మిని స్ట్రేషన్ తోపాటు కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా నియమించారు. ఇదిలా ఉండగా



రాహూల్‌గాంధీ పాదయాత్రలో కర్నాటక రాష్ట్రంతో పాటు తెలంగా ణలో కూడ కీలకభూమిక పోషించే అవకాశం తమ నాయకుడికి రావటంతో మంథని నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. అదేవిధంగా తెలంగాణలో జరిగే భారత్ జోడో పాద యాత్రలో మంథని నియోజకవర్గం నుండి పాల్గొనటానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారు.

## మృతిచెందిన రైతు కుటుంబానికి రైతుభీమా అమలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం గాజులపల్లి గ్రామంలో ఇటీవల ఎర్రం శెట్టి రాజయ్య అనే రైతు మరణించగా అతని బార్య ఎర్రంశెట్టి సునితకు రైతుభీమా అమలుకు సంబంధించి బుధవారం పత్రాలను పూర్తి చేయటం జరిగిందని సర్పంచ్ కారెంగుల సుధాకర్ తెలిపారు. వ్యవసాయ అధికారుల సమక్షంలో పత్రాలపైన నామిని సంతకాలు తీసుకోవటం జరిగిందని త్వరలోనే రైతుభీమా కింద రూ.5లక్షలు జమ అవుతాయని సర ్పంచ్ తెలిపారు. ఈ కార క్రమంలో ఇంఛార్జీ ఏవో శ్రీకాంత్, ఎఇవో సుధీర్, రైతు సమన్వయ అధ్యక్షుడు దొడ్డ లింగయ్య, టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యకార్యచరణ సమితి కరపత్ర ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పెరిగిన మున్సిపల్ ఇంటిపన్నులు వెంటనే తగ్గించాలని కోరుతూ అన్ని కుల సంఘాల ఆద్వర్యంలో ఏర్పరిచిన ఐక్యకార్యచరణ సమితి సభ్యులు వరలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు ఉద్యమ కార్యచరణ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో పెరిగినటువంటి పన్నులకు వ్యతిరేకంగా పెరిగిన పన్నులను నిరసిస్తూ నేడు ఉదయం 10 గంటలకు వరలక్ష్మి ఫంక్షన్ హాల్ నుండి బైక్ర్యాలి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బైక్ర్యాలీలో పట్టణంలోని మేదావులు, అన్ని కుల సంఘాలు ,యువజనసంఘాల నాయకులు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు డిసిఒ ఇంద్రసేనారెడ్డి, ఐక్యకార్యచరణ సమితి సభ్యులు చేపూరి సత్యనారాయణ,కటుకం మహేష్, ఎన్నం మునిందర్, పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, రెడ్డి సంఘం అద్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి, వైశ్య సంఘం అద్యక్షులు సిరిపురం రాజు, మ్యాదరి సంఘం అద్యక్షులు మొలుమురి రమేష్ , నాయిబ్రహ్మణ సంఘం అద్యక్షులు గర్శకుర్తి కనుకయ్య, అంబేద్కర్ సంఘం అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, నాయకులు దూస రాము, గుర్రం మల్లారెడ్డి, రత్నాకర్ రెడ్డి, చిల్లశ్రావణ్, కొక్కుల కనకయ్య, కొండ గంగయ్య, గుర్రం ఆనందరెడ్డి, కట్ట చిరంజీవాచారి, తాటిపెల్లి శివ, పోతు రాజు, సిరిపురం శ్రీనివాస్, కొక్కుల రామ్మోహన్, బొల్లం సాంబమూర్తి, ఇప్పనపల్లి రాజేశం, బొద్దుల వెంకటేశం, కొత్తూరి శ్రీనివాస్, గుండేటి వెంకటరమణ, పులిపాక లక్ష్మినారాయణ, ఎలిగేటి కృష్ణహరి, శ్రీనివాస్, బోగహరికిషన్, సుంకే సురేష్, గుర్రం సమర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రచ్చపల్లిలో రెండవ అంగన్‌వాడీ కేంద్రానికి భూమిపూజ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం రచ్చపల్లి గ్రామంలో రెండవ అంగన్‌వాడీ కేంద్రానికి బుధవారం సర్పంచ్ కనవేన శ్రీనివాస్ భూమి పూజ చేశారు. రచ్చపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనిలో రెండవ అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు కోసం ఆర్‌జి 3 జిఎం దృష్టికి తీసుకరాగా రెండవ అంగన్‌వాడీ కేంద్రానికి రూ.12లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. రెండవ అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం కోసం భూమిపూజ చేసి పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మిర్యాల ప్రసాదరావు, ఉపసర్పంచ్ గుర్రం సదానందం, వార్డు సభ్యులు సల్పాల లావణ్య,, వడ్లకొండ సునిత, అంగన్‌వాడీ టీచర్ నామని సరిత, అషాడపు సునిత, గుర్రం దేవేందర్, దాసరి ప్రసాద్, చెరుకు వెంకటేశ్వర్లు,జెఇ రవిందర్, కంట్రాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ముద్దం కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:



టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్‌మండల శాఖ అద్యక్షులు ముద్దం కుమార్ చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే రవిశంకర్‌పర్యటించి ఆయన నివాసాన్ని సందర్శించగా టిఆర్ఎస్ శ్రేణుల సమక్షంలో ఘనంగా పట్టు వస్త్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర సర్కార్ కృషి చేస్తుందని అన్నారు. వారిని వ్యాపార వేత్తలుగా ఎదిగేందుకే దళితబందును ప్రవేశపెట్టారని తెలిపారు. దళితులు నిరాశ పడవద్దని దశల వారిగా అర్హత కలిగిన వారందరికి దళితబంధు అమలు చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో పలు ప్రజా ప్రతినిదులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## మల్టీపర్పస్ వర్కర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్ ఆధ్వర్యంలో మండల మల్టీపర్పస్ వర్కర్స్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లద్దూరి నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా లింగవ్వ, లక్ష్మణ్, ప్రధానకార్యదర్శిగా గద్దెగారి శేఖర్, ప్రచార కార్యదర్శిగా కమల్,కోశాధికారిగా తిరుపతి, సహాయకార్యదర్శిగా నర్సవ్వలు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాగి జావతో అనారోగ్యం దూరం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



రాగిజావతో అనారోగ్యం దూరమవుతుందని ఎంపీటీసీ అరుణ్‌కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు. జావను సమకూర్చిన సత్యసాయి సేవా సమితిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవి, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణవేణి, పద్మ, శ్రీనివాస్, అక్బర్, గజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి2ను సందర్శించిన రిటైర్డ్ డైరెక్టర్

రామగిరి, అక్టోబర్19, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిని రిటైర్డ్ డైరెక్టర్ గోపాలరావు ఆర్జీ3 జీఎం తన్నీరు వెంకటేశ్వరరావుతో కలిసి సందర్శించారు. వివరాల్లోకి వేళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2, ఉపరితల గనిని ఏరియా జీయంతో కలిసి సందర్శించిన ఆయన ముందుగా వ్యూపాయింట్ వద్ద నుంచి కార్మికులు వివిధపని స్థలాల్లో నిర్వహిస్తున్న పలు విధులను పరిశీలించారు. అనతరం ఓసిపి1 గనిని సందర్శించారు. ఈయన సింగరేణి టెక్నికల్ డైరెక్టర్‌గా 95 నుంచి 96 వరకు, అదే విధంగా 96 నుంచి 98 వరకు కంపెనీ అద్వైజర్‌గా విధులు నిర్వహించారు. ఆయన వేంట ఎస్ఓటూ జీఎం గుంజపడిగే రుఘుపతి, ఓసిపి1 పిఓ రాధకృష్ణ,శ్రీనివాస్ నాగరాజు, తదితరుల పాల్గొన్నారు.

## రహదారుల వెంట ధాన్యాన్ని ఆరపోస్తే కఠిన చర్యలు

హుజూరాబాద్, ప్రభాతవార్త :

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రధాన రహదారులపై అరబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం పరకాల క్రాస్ రోడ్డు నుండి కమలాపూర్‌కు వెళ్ళే రహదారిపై వరి ధాన్యాన్ని అరబోసిన రైతులను హెచ్చరించి తొలగించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... మండలంలోని గ్రామాలలో వరి కోతలు మొదలైనందున కోసిన వరి ధాన్యాన్ని రహదారులపై ఆరబెడుతున్నారని, రాత్రి సమయాల్లో ఆ రహదారుల వెంట ప్రయాణించే వాహనదారులు ధాన్యం కుప్పలను గమనించకుండా ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ధాన్యాన్ని రోడ్ల వెంట ఆరబోస్తుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవడంతో పాటు ప్రాణాలను సైతం కొల్పోతున్నారని ఆయన తెలిపారు. రైతులు పంట ధాన్యాన్ని తమ పొలం వద్దనే ఆరబోసుకోవాలని సూచించారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## గూడూరులో కాంగ్రెస్ సంబురాలు

*గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

ఎఐసిసి అధ్యక్షుడిగా మల్లిఖార్జునఖర్గే ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గూడూరులో బుధవారం కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు గూడూరు బస్టాండ్‌లో బాణాసంచా పేల్చి నినాదాలు చేసారు. ఏఐసిసి అధ్యక్ష ఎన్నికకు మూడు రోజుల క్రితం పోలింగ్ ప్రక్రియ నిర్వహించగా బుధవారం ఓట్ల లెకి ౢంపు చేపట్టి ఫలితాలు వెల్లడించిన విశయం తెలిసిందే. మల్లిఖార్జునఖర్గే భారీ మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల స్థానిక నాయకులు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎఐసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, కత్తి స్వామిలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అనుమతిలేని క్రాకర్స్‌విక్రయదారులపై చర్యలు తప్పవు

### - డీసీపీ సీతారాం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

క్రాకర్ విక్రయించాలనుకునే ప్రతీఒక్కరు పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ ఉంటేనే అనుమతి ఉంటుందని లేకుంటే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీసీపీ సీతారాం హెచ్చరించారు. జనగామ



డీసీపీ కార్యాలయంలో బుధవారం జనగామ జిల్లాకు సంబంధించిన క్రాకర్స్ షాపుల యజమానులతో డీసీపీ సీతారాం, ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్, డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ మధుకరలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర భ్ంగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ క్రాకర్స్ విక్రయించే యజమానులకు పలురకాల సూచనలు చేశారు. ఇందులో భాగంగా పబ్లిక్ ప్లేస్‌లో షాపు నిర్వహించాలంటే మున్సిపాలిటీ లేదా కన్సండ్ అథారిటీ అనుమతి పొందాలని, ప్రైవేటు ప్రాపర్టి అయితే ఆ ప్రాపర్టికి సంబంధించిన యజమాని సర్టిఫికెట్, వేరుగా షాపు నిర్వహించినట్లయితే షాపు పక్క యజమానుల అనుమతి తీసుకుని ఫైర్ ఆఫీసర్ పర్మీషన్ తీసుకుని ఎస్‌బీఐ బ్యాంకులో రూ.800 చలాన్ కట్టి ఇచ్చినట్లయితే అప్లికేషన్ ఫామ్‌లో అన్ని వివరాలు పొందుపరిచి వారికి సంబంధించిన పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఇట్టి టెంపరరీ షాపులకు ఈనెల 20నుంచి 27వరకు అనుమతి ఉంటుందని, షాపులముందు క్రాకర్స్ అమ్మడం నిషేధమని, ఎవరైనా ఏషాపులో అయిన టపాకాయలు విక్రయించాలంటే పోలీసులచే క్లియరెన్స్ సర్టిఫికెట్ ఉంటేనే అనుమతి ఉంటుందని, లేనివారిపై చట్టరిత్యా చర్యలుతీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# అభ్యసన ఫలితాల ఆధారంగా బోధన చేపట్టాలి

**తొలిమెట్టు ఎంతో ప్రతిష్టాత్మకం**

**ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి**

**టీచర్‌లు యూనిట్, పీరియడ్ ప్లాన్‌లు రాయాలి**

**విద్యార్థినీ విద్యార్థులో ఉన్న భయాన్ని పోగొట్టాలి**

**రాష్ట్ర పరిశీలకులు,టిఎస్ఎంఎస్ జెడి సరోజినీ దేవి**

*ములుగు, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*

అభ్యసన ఫలితాల ఆధారంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన చేయాలని రాష్ట్ర పరిశీలకులు, తెలంగాణ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించడానికి ఆమె ములుగు జిల్లా ములుగు మండలంలోని ఎంపీపీఎస్ జంగాలపల్లి, ఎంపీపీఎస్ జంగాలపల్లి క్రాస్ రోడ్, వెంకటాపూర్ మండలంలోని ఎంపీపీఎస్ వెంకటాపూర్ లను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధన తీరును, టిఎస్ఎంను, లెసన్ ప్లాన్‌లను పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధనలో ఉపకరణాలను ఎలా ఉపయోగిస్తున్నారో తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు సరోజినీ దేవి మాట్లాడుతూ తెలుగు, గణితం బోధనలో ఖచ్చింతంగా 90 నిమిషాల పీరియడ్ ను నిర్వహించాలని, గ్రంథాలయం పీరియడ్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. మొదటి 45 నిమిషాల కనీస సామార్థ్యాల సాధన కోసం మిగతా 45 నిమిషాలు పాఠ్యాంశాల ఆధారిత బోధన చేసి అభ్యసన ఫలితాలను రాబట్టాలని ఆమె పేర్కొన్నారు. ఆరు వరుస పని దినాలలో అయిదు రోజులు బోధనకు ఆరవ రోజు మూల్యాంకనం చేయాలని సూచించారు. ప్రతి నెల విద్యార్థి యొక్క ప్రగతిని స్టూడెంట్ లెర్నింగ్ ట్రాకర్ ఆప్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. పాఠశాలల్లో సబ్జెక్ట్ వారీగా, తరగతి వారీగా, పాఠశాల వారీగా విద్యార్థుల ప్రగతిని నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతి నెల మూడవ శనివారం బాల సభ, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి, ములుగు, వెంకటాపూర్ మండలాల ఎంఈఓ సామల శ్రీనివాస్, వెంకటాపూర్ తొలిమెట్లు నోడల్ ఆఫీసర్ ప్రభాకర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, వీరెందర్, పెండ్యాల సలేంద్రం, మహేందర్, శ్యాం వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, సీఆర్పీ కుమార్ పాడియా, ఎంఐసి కో ఆర్డినేటర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎంపీపీఎస్ వెంకటాపూర్ పాఠశాలలో అడిచర్ల రాజయ్య 4వ తరగతి గణితం, నూనె ప్రవీణ 5వ తరగతి ఆంగ్లం టిఎల్ఎంతో బోధన చేయగా పరిశీలకులు సంతృప్తి చెందారు. ఎంపీపీఎస్ జంగాలపల్లి, ఎంపీపీఎస్ జంగాలపల్లి క్రాస్ రోడ్ పాఠశాలల్లో బోధించిన ఉపాధ్యాయుల పట్ల కూడా సంతృప్తి చేందారు.



## వేటగాళ్ల విద్యుత్ తీగలకు తగిలి షాక్‌కు గురైన రైతు

**గాయాల పాలైన వైనం**

**తృటిలో తప్పిన ప్రాణాపాయం**

*వెంకటాపూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చి జంతువులను వేటాడి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ ఉచ్చులకు గ్రామానికి చెందిన ఒకరు మృతి చెందగా బుధవారం ముగ్గురు వేటగాళ్లు లింగాపూర్ కి వెళ్లే దారిలో అటవీ జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి వడ్డేపల్లి రాజు అనే రైతు గాయాలపాలై తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. గాయపడిన వ్యక్తిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స జరుపుతున్నారు. అటవీ జంతువులను వేటాడెందుకు వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది 11 కెవి విద్యుత్ లైన్‌కు వైర్లు తగిలించి చేనులో విద్యుత్ తీగలను అమర్చుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులను వారిని గుర్తించి చట్టపరమైన



## అనాథలకు చేయూత ఇవ్వడం మానవతకు ప్రతీక

*జనగామ, అక్టోబరు 19, ప్రభాతవార్త:*

నాకు నావారు లేరనే నైరాశ్యానికి గురయ్యే అనాథ పిల్లలకు తమకు తోచిన విధంగా చేయత ఇవ్వడం మానవతకు ప్రతీక అని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. బుధవారం పగలు జనగామ శివారు పసరమడ్ల చంపక్‌హిల్స్ ప్రాంతంలో మాతృదర్శన్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అతిథి ఆర్ఫానేజ్ హోమ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లయన్స్‌క్లబ్ హన్మకొండ ఆత్మీయ సభ్యుడు మార్గం ప్రభాకర్ తన దివంగత శ్రీమతి ప్రేమలత జ్ఞాపకార్థం రూ.40వేల విలువగల 15ఐరన్ మంచాలు, నోట్‌బుక్స్, ఇతర సామాగ్రిని ఆర్ఫానేజ్ హోమ్‌కు వితరణ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా స్థితిమంతులైనవారు అనాథలకు అండగా నిలవాలని అలాంటి కార్యానికి శ్రీకారం చుట్టిన ప్రభాకర్ సేవానిరతిని అభినందించారు. హోమ్ వాతావరణం గమనించిన ప్రభాకర్ మాట్లాడుతూ హోమ్‌లో ఉన్నత క్లాస్ 4వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతీ సంవత్సరం రూ.5వేలు నగదు బహుమతి ఇస్తానని ప్రకటించారు. అనంతరం ప్రభాకర్ కుటుంబ సభ్యులు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో క్లబ్‌నాయకులు, జిల్లానాయకులు డయాబెటిక్ అండ్ మార్కెటింగ్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా, సిహెచ్.శ్యామేల్, బి.నాగేంద్రబాబు, సిహెచ్.రఘునాథరెడ్డి, నాగమణి, చంద్రగిరి ప్రసాద్, మహ్మద్ గౌస్,మోహినుద్దీన్, అరబిందో సొసైటీ పీఆర్‌వో హోమ్ నిర్వాహకులు ఎన్.చంద్రశేఖర్, ఎన్.శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అథ్లెటిక్ పోటీలను ప్రారంభించిన చైర్ పర్సన్

*భూపాలపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో బుధవారం జూనియర్ అథ్లెటిక్స్ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి సిద్దూ ప్రారంభించారు. ఈ పోటీలలో అండర్ 14,16,18,20 సంవత్సరాల బాలబాలికలకు పోటీలు నిర్వహించగా సుమారు 300 మంది హాజరయ్యారు. పోటీలలో భాగంగా 60,100,200,400,600, 800,1500 మీటర్ల పరుగుపందెంతో పాటు లాంగ్ జంప్, షాట్‌పుట్, జోవాలిన్ త్రో పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారిలో 30 మందిని ఎంపిక చేసి ఈనెల 22,23 తేదీలలో హన్మకొండలో జరిగే 8వ రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించటం జరుగుతుందని అసోసియేషన్ కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షుడు పొక్కూరి చిన్నంరాజయ్య, ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ కొత్తపల్లి సారంగపాణి, ఉపాద్యక్షులు జాగరి అజయ్‌కుమార్, పర్స శ్రీనివాస్, కోశాధికారి బెడిక రాజయ్య, జాయింట్ సెక్రటరి సాంబమూర్తి, నాయకులు రాజన్న పాల్గొన్నారు.



# ఇంటింటికి సంక్షేమ పథకం అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

## -ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి



రాయపర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఇంటింటికి సంక్షేమ పథకం అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యయమని ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల వివాహాలు అయిన పేదింటి ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ పథకం క్రింద మంజూరు చేసిన రూ. 1 లక్ష 116/-ల విలువగల చెక్కులను ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదిండి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ ఒక వరం లాంటిదన్నారు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, ఆసరా ఫించన్, రైతు బంధు, రైతు భీమా, మిషన్ భగీరథ లాంటి తదితర సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, సర్పంచ్‌లు గారే నర్సయ్య, లేతాకుల సుమతి యాధవ రెడ్డి, గాదే హేమలత రవీందర్ రెడ్డి, గూబ యాకమ్మ, గజావెల్లి అనంత ప్రసాద్, గుడెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీలు ఐత రాంచందర్, చిక్కొండ వీరస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, పార్టీ కార్యదర్శి రామా రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రామ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలకు దక్కిన కీర్తి కిరీటి పురస్కారం

## సామాజిక సేవకురాలు సాగంటి మంజుల



వరంగల్ అక్టోబర్ 20(ప్రభాతవార్త :

మనస్సాక్షితో చేసిన సామాజిక సేవలకు కీర్తి కిరీటి జాతీయ టాలెంట్ అవార్డు పురస్కారం దక్కిందని సామాజిక సేవకురాలు సాగంటి మంజుల కీర్తి కిరీటి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కన్నతల్లి ఫౌండేషన్ అధ్వర్యంలో వివిధ రంగాలో విశిష్ట సేవలందిస్తున్న వారికి కీర్తి కిరీటి జాతియ టాలెంట్ అవార్డుల ప్రదానోత్సవం సంధర్భాంగా జాతీయ టాలెంట్ అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ హన్మకొండ జిల్లా గోపాలపురానికి చెందిన తాను జాతీయ టాలెంట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని అన్నారు. బి.ఎడ్ కళాశాల అధ్యాపకురాలిగా, రిఫోర్టర్ గా, నేను సైతం ఫౌండేషన్ కన్వీనర్‌గా, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అఫ్ ఇండియా స్టేట్ ఆక్టివ్ మెంబర్ గా, డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపధ్యక్షురాలిగా ఎన్నో సేవలందిస్తున్న తనకి దక్కిన గౌరవ పురస్కారం అని తెలిపారు. ఈ ఆవార్డు తో సమాజ సేవలో ఇంకా బాధ్యత పెరిగిందని ఈబాధ్యతకు ఇంకా వన్నె తెచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ రాజన్ బాబు తో సపాటు, శైలజభరత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దృశ్యకళల సంఘం చైర్ పర్సన్, భక్త రామదాసు పదకొండవ తరానికి చెందిన వారసులు కంచర్ల శ్రీనివాసు, శ్రీనాథ కవి సార్వ భౌముని వారసులు కాగురి శ్రీనివాస శర్మ, డాక్టర్ సుమన్ శర్మ, వీణ సరస్వతి సినీనటి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్



నల్లబెల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేసిన మహానీయుడు మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ ఆశయాలు సాధిస్తామని ఎంసీపీయు మండల కార్యదర్శి దామ సాంబయ్య పేర్కొన్నారు. ఎంసీపీఐయూ వ్యవస్థాపక నేత మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ 14వ వర్థంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో ఆయన చిత్రపటానికి ఎంసీపీయు శ్రేణులు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దామ సాంబయ్య మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తికోసం అనేక సాయుధ పోరాటాలు చేసిన మహానీయుడు ఓంకార్ అని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గం నుంచి 5 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గలమెత్తి అసెంబ్లీ టైగర్‌గా పేరు తెచ్చుకున్న ఓంకార్ ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతరం ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక వరంగల్ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, రైతు సంఘం డివిజన్ అద్యక్షుడు, బొల్ల సుదర్శన్, మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, సమ్మయ్య, కోటి, బాబు, విజయ్, సాంబయ్య, సది, కిరణ్, భిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో కార్మికులది ముఖ్యపాత్ర

## జిల్లా అధ్యక్షుడు ఎండి.సాధిక్



మామునూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :

భవణ నిర్మాన రంగాల కార్మిక సంఘం తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం ముఖ్యభూమిక ఫోషంచారని మన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండి.సాధిక్ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కార్మికుల బతుకులు రోడ్డున పడ్డాయని రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు రాష్ట్రంలో సుమారు 80లక్షల కుటుంబాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ వచ్చాక భవన నిర్మాన కార్మికుల బతుకులు ఆగమ్య గోచరంగా మారాయని, లక్షల కుటుంబాల బతుకులు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాజీపేట, హన్మకొండ, వరంగల్ అడ్డాలోని కార్మికులు స్థానికంగా పనులు లేకుండా అడ్డాల్లో కాలీగా కూర్చుంటున్నారని దీనికి కారణం ఒరిస్సా, చత్తీస్‌గఢ్, భీహార్ తదితర ప్రాంతాలనుండి వలస కూలీలే కారణమని అన్నారు. స్థానికేతర కూలీలు తక్కువ కూలీ ధరలతో పనులు చేయడం వలన పనిలేకుండా పోయిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆంద్రా ప్రజలను తరిమికొట్టిన విధంగా వలస లేమర్లను తరిమి కొట్టక పోతే రాన్నురోజుల్లో స్థానిక భవన నిర్మాన కార్మికులు పని కరువు ఎదురు కోవాల్సిన పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ఇతర రాష్ట్ర లేబర్లను తిరిగి పంపంచే భాద్యత ప్రభుత్వం తీసుకోవాలని, స్వరాష్ట్ర కార్మికుల బతుకులు చితికి పోకుండా కాపాడాల్సిన గురుతర బాద్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బందు, రైతు భీమ, ధళిత బందు లాంటి సంక్షేమ పథకాలు భవన రిర్మాణ కార్మికులకు ప్రత్యామ్నాయ పథకాలు సూచించాలని భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యామ్నాయ జీవనోపాది లేదని రాష్ట్ర ప్రబుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# విద్యార్థులను సన్మానించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రాయపర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త




లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఎస్ఏ1 పరీక్షల్లో 7,8,9 తరగతులలో మెరిట్ సాధించిన విద్యార్థులను లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మానించి మెమోంటులు అందించారు .ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిల్లా సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు కే. లింగమూర్తి, సతీష్, సునీల్, ఉపాధ్యాయులు రావుల భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాక్ ఆధ్వర్యంలో తాపీమేస్త్రీలకు శిక్షణ తరగతులు

ఎల్కతుర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని దామెర గ్రామంలో దాదాపు 40 మంది కూలీలకు న్యాక్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలకు శిక్షణ ఇచ్చినట్లు నిర్వాహకులు శ్రీనివాస రెడ్డి అనంత రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి యొక్క స్కిల్ ఆధారంగా ఏ, బీ లుగా విభజించి ఒక్కొక్కరికి ప్రత్యేకంగా శిక్షణ ఏర్పాటు చేసి బ్యాచ్ చొప్పున మొత్తం 54 మందికి స్త్రీ పురుషులతో కలిపి శిక్షణ ఇచ్చినట్లు శిక్షణ అనంతరము వారికి సర్టిఫికేట్లను ప్రధానం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన వారు అవుల రాజేందర్ మద్దే అన్నయ్య, తిరుపతి, సుధాకర్ చంద్రమౌళి, లావణ్య తదితరులు శిక్షణ అనంతరం వారికి సర్టిఫికేట్లను ప్రధానం చేస్తున్నట్లు వారు తెలిపారు. 15 రోజుల పాటు శిక్షణలో ప్రతిరోజు భోజనంతో పాటు రూ. 300లను వారి ఖాతాలో జమ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

# మృతుల కుటుంబాలకు సంఘం అండగా ఉంటుంది

## జిల్లా అధ్యక్షులు మూల వీరనర్సింహులు

మామునూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :



భవన నిర్మాణ రంగంలో పని చేసే కార్మికుడు కొండిపర్తి గ్రామనికి చెందిన గుండోజి వెంకటస్వామి 56 సంవత్సరాలు ఆనారోగ్య కారణాల వలన మంగళవారం రోజున చనిపోవడం జరిగింది, సంఘ కార్మికులు ఇచ్చిన సమాచారం మేరకు బిఎన్ఆర్ కెవిస్ హన్యకొండ జిల్లా అధ్యక్షుడు మూల వీరనర్సింహులు, జిల్లా కార్మిక నాయకులు కలిసి మృతిని కుటుండాన్ని పరామర్శించారు. అనంతరం సంఘం తరుపున మృతిని కుటుంబానికి అన్ని విదాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజీముద్దిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి, జిల్లా సహాయ ప్రచార కార్యదర్శి తాటికామల శంకర్, గ్రామ అధ్యక్షుడు మునిగాల సాయిలు, అనిల్, చేరాలు, మల్లయ, రమేష్, రాజు, సాంబయ్య, రాజు, కార్మికులు పాల్గోన్నారు.




# వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీచేపట్టాలి

## - వికలాంగుల సంక్షేమశాఖ ఏడీ జయంతికి వినతి

*జనగామ టౌన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:*
జిల్లాలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వికలాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి నిర్వహించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఎన్పీఆర్డీ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల సంక్షేమశాఖ ఏడీ జయంతికి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్పీఆర్‌డీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లగణేష పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాలుగు శాతం వికలాంగుల రిజర్వేషన్లు, బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి వాటిని భర్తీ చేయాలని కోరుతూ సంబంధిత జీవో కాపీలను జతపరుస్తూ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కె.వాసుదేవరెడ్డి లేఖలు రాసి దాదాపు రెండునెలలు కావస్తుందని తెలిపారు. జిల్లాఉన్నతాధికారులు ఇప్పటివరకు జిల్లాలో ఎన్ని బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ఖాళీలు న్నాయో వివరాలు ఇవ్వాలని తెలిపారు. సీఎం కేసీఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన నియామకాల హామీని నెరవేర్చాలని, అర్హులైన వికలాంగ నిరుద్యోగులందరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. జిల్లాలో వికలాంగులు సహాయ పరికరాల కోసం ఇబ్బందులు పడుతున్నారని వారందరికి పరికరాలు అందించాలని తెలిపారు. జిల్లాకేంద్రంలో టీసీపీసీ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. సబ్సిడీ రుణాల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం నిరుద్యోగ వికలాంగులకు సబ్సిడీ రుణాలు అందించి ఆర్థిక ప్రగతికి సహకారం అందించాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా సంక్షేమ శాఖనుంచే రుణాలు అందించాలని అన్నారు. వికలాంగులు వారి సమస్యలు చెప్పుకునేందుకు ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణితో సంబంధం లేకుండా ఇతర జిల్లాలో నిర్వహిస్తున్న విధంగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారంలో ఒకరోజు వికలాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి నిర్వహించాలని తెలిపారు. ప్రతినెలా వికలాంగుల సమస్యలపై వికలాంగులు, జిల్లా అధికారులతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. జిల్లా ఆస్పత్రిలో మెడికల్ బోర్డు ఏర్పాటుచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తోట సురేందర్, పట్టణ కార్యదర్శి ఉప్పరివేణు తదితరులు పాల్గొన్నారు.



## 21న మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నితియా ముషాయిరా

*జనగామ, అక్టోబరు 19, ప్రభాతవార్త:*
జనగామ జిల్లాలో 21న శుక్రవారం రోజున సాయంత్రం 6గంటలకు లక్ష్మీబాయికుంట, ఏక్‌మినార్‌చౌరస్తా, గిర్నిగడ్డలో తెలంగాణ రాష్ట్రస్థాయి నాతియా ముషాయిరా, మిలాద్ ఉన్ నబీ జల్సా ఏర్పాటు చేయడం జరుగుతుందని ముస్లిం డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది మహ్మద్ జమాల్ షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహ్మద్ అమిర్ అలీకాన్, కమిషనర్ రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్ట్ మహ్మద్ అమిర్, మౌలానా ముఫ్తి మహ్మద్‌జకరియా సాబ్, వరంగల్ ఇతర జిల్లాలకు చెందిన ప్రముఖులు కవులు పాల్గొంటారని తెలిపారు. అలాగే నాతియా ముషాయిరాలో హైదరాబాద్‌కు చెందిన ప్రముక కవులు డాక్టర్ షకీల్ ఫారుఖీ, డా.తయ్యబ్‌పాషా ఖాద్రి, ఫరీద్ సహీర్, వరంగల్‌కు చెందిన కవులు ఎక్బాల్ దర్ద్, వహీద్ గుల్షన్, నాసర్ వహీద్, మహీర్ అబీది, డా.రహీమ్ రామేష్ తదితరులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## టాబ్లెట్ల కిట్టు పంపిణీచేసిన పోకల శివకుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సర్పంచ్‌ల ఫోరం



అధ్యక్షులు పోకల శివకుమార్ అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ శ్రీతేజ ఆధ్వర్యంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై బాలింతలకు కేసీఆర్ కిట్టు, వయోవృద్ధులకు బీపీ,షుగర్ టాబ్లెట్ల కిట్టు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పోకల శివకుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ఉషా, డాక్టర్ బిక్కునాయక్, ఆశ వర్కర్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో దొంగల భీభత్సం

*జఫర్‌గడ్, అక్టోబరు 19, ప్రభాతవార్త:*
మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పొన్నాల రవీందర్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలుపడి నగదు, బంగారు ఎత్తుకెళ్లారని పోలీసులు, గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పొన్నాల రవీందర్ ఇంటికి తాళంవేసి పొలంపనికి వెళ్లి తిరిగి సాయంత్రం వచ్చేసరికి తాళంపగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బీరువాలాకర్‌లో ఉన్న పదిగ్రాముల బంగారం, రూ.30వేల నగదు ఎత్తుకెళ్లారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్ తెలిపారు.



## బహిరంగ సభకు తరలిన గౌడసంఘం నాయకులు

*జఫర్‌గడ్,అక్టోబరు 19, ప్రభాతవార్త:*
యాదగిరిగుట్టలో కల్లుగీత కార్మికసంఘం ఆధ్వర్యంలో జరుగు బహిరంగసభకు జఫర్‌గడ్ మండలం నుంచి పలు గ్రామాల నుంచి గౌడసంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. కల్లుగీత కార్మికసంఘం అధ్యక్షులు గడ్డంరాజుగౌడ్, గౌరవ అధ్యక్షులు మెరుగు నరసింహాగౌడ్, జిల్లా సహాయకార్యదర్శి నాని యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున కల్లుగీత కార్మికులు బయలుదేరడం జరిగింది. ఉప్పుగల్లు, కూనూరు, జఫర్గడ్ తిమ్మంపేట తమ్మడపల్లి ఐ, సూరారం, తీగారం, షాపెల్లి తమ్మడపల్లి (జీ) ఓబులాపురం హిమ్మత్‌నగర్, జఫర్‌గడ్ గ్రామాల కల్లుగీత కార్మికసొసైటీ అధ్యక్షులు కార్యదర్శులు, డైరెక్టర్ల ఆధ్వర్యంలో సుమారుగా 500మంది గీతకార్మికులు బహిరంగసభకు తరలివెళ్లారని తెలిపారు. కార్యక్రమంలో కేజీకెఎస్ మండల గౌరవ అధ్యక్షులు మేరు నరసింహం, కార్యదర్శి తాళ్లపల్లి మహేందర్, జిల్లా సహాయ కార్యదర్శి నాని యాదగిరి, నాయకులు సుభాష్, పట్టపురు కృష్ణ, సతీష్, పులిశ్రావణ్‌కుమార్, చిర్ర చందర్, మెరుగు మహేందర్, బుర్ర తిరుపతి, బుడగ కృష్ణ, మెరుగు ఎల్లగౌడ్ తదితరులు తరలివెళ్లారు.



## తాటికొండలో చల్ల దంపతుల దాతృత్వం

### - మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:*
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామంలో ఐదవ వార్డులోని రొడ్డ ఉప్పలమ్మ అనారోగ్య కారణాలతో మంగళవారం మృతిచెందింది. ఈ మేరకు బుధవారం చల్ల దంపతులైన గ్రామ సర్పంచ్ చల్ల ఉమాసుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. గ్రామంలో మృతిచెందిన వారి ప్రతీ కుటుంబానికి తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందచేస్తూ తమ సేవాగుణాన్ని చాటుతున్నారు. పుట్టిన ఊరుకు సేవచేయాలనే తపనతో రాజకీయ అరంగేట్రం చేసి దంపతులిద్దరు ఒకరు గ్రామసర్పంచ్‌గా మరొకరు స్టేషన్‌ఘన్‌పూర్ వైస్‌ఎంపీపీగా ఎన్నికైన తమదైన శైలిలో సేవ చేస్తున్నారు. చదువులో రాణిస్తూ పై చదువులు చదవడానికి ఆర్థిక స్థోమత లేక బాధపడుతున్న నిరుపేద విద్యార్థులకు ఆర్థికసాయం అందచేస్తూ వారికి చేయూతనిస్తున్నారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ గ్రామాన్ని అభివృద్ధిపథంలో చల్లదంపతులు తీసుకెళ్లుతున్నట్లు గ్రామస్థులు కొనియాడుతున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు మారపాక రేణుక, ఎల్లస్వామి, గ్రామపెద్దలు గునిగంటి మల్లయ్య, చింతపండు చంద్రమౌళి, యూత్‌నాయకులు బలిజ రాజు, బొల్లం నాగరాజు, బట్టు ఏలియా తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:*
డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్థానిక విద్యాజ్యోతి డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల చేత బుధవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యాదగిరి మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం రాష్ట్ర రీజినల్ కోఆర్డినేటర్, అలాగే కాకతీయ యూనివర్శిటీ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆదేశాల మేరకు కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల క్లీన్ ఇండియాకార్యక్రమం నిర్వహించామన్నారు. అందులో భాగంగా బస్టాండ్ ఆవరణలో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని తొలగించి ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. మనతోపాటు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన మనం రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామనే విషయాన్ని తెలియచేయడానికి ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నకిలీ ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

**-జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్**

**-కొయ్యూర్ జై హనుమాన్ దుకాణం సీజ్**

*మల్హర్‌రావు, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

నకిలీ ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ హెచ్చరించారు. మండలంలోని కొయ్యూర్‌లో గల జై హనుమాన్ ఎరువుల దుకాణంలో బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పురుగు మందులకు సంబంధించిన స్టాక్ రిజిస్ట్రార్ రాయకపోవడం, పురుగు మందులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకపోవడం, కాలం చెల్లిన మందుల స్టాక్‌ను గుర్తించినట్లు తెలిపారు. ఫెర్టిలైజర్ యాక్ట్ కింద షాపును సీజ్ చేసి ఎరువుల దుకాణంలో ఉన్న స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈతనిఖీల్లో వారి వెంట మండల వ్యవసాయాధికారి ముంజ మహేష్ యాదవ్, ఏఈఓలు మనీషా, అనూష పాల్గొన్నారు.



# భారత్ జోడో యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**

*కాటారం, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

భారత్ జోడో యాత్రలో కాటారం మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశాన్ని ఐక్యం చేయడం కోసం భావి భారత ప్రధాని రాహూల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కొనసాగుతున్న క్రమంలో ఈనెల 23న తెలంగాణలో ప్రవేశించి నవంబర్ 7న పూర్తవుతున్న నేపథ్యంలో ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలంగాణ యాత్ర ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా కాటారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. భారత్ జోడో యాత్రలో కాటారం మండల నుండి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గత 8సంవత్సరాల నుండి బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మత విద్దేషాలు విశృంఖలంగా వ్యాప్తి చేస్తున్న క్రమంలో నిత్యవసరాలపై జిఎస్టి అధికంగా వేస్తూ, డిజీల్, పెట్రోల్, గ్యాస్ ధరలను అధికంగా పెంచి, పేద ప్రజల నడ్డి విరుస్తూ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా, రైతులకు మద్దతు ధర కల్పించడంలో విఫలమైన బిజెపి ప్రభుత్వం తీరును నిరసిస్తూ భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు ప్రకటించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కో-ఆప్షన్ సభ్యులు అజీజ్, మాజీ ఎంపిపి బొడ్డు మల్లయ్య, గద్దె సమ్మిరెడ్డి, రమేష్ రెడ్డి, కుంభం స్వప్న రెడ్డి, వెంకటస్వామి, రవీందర్ రావు, కొట్టె శ్రీహరి, అశోక్, కదారి విక్రమ్, ఉంసింగ్, సమ్మిరెడ్డి, ప్రభాకర్‌తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళశాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి

*కాటారం, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలను బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళశాలలో అధ్యాపకుల బోధన, సిలబస్, విద్యార్థుల హజరు శాతం, పరీక్షల నిర్వాహణ, కళశాలలో మౌలిక వసతుల గూర్చి ఆరా తీశారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులను వివిధ సబ్జెక్టుల అంశాలపై పలు ప్రశ్నలు అడిగి విద్యార్థులు ఇచ్చిన సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అంశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. అనంతరం నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కళశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్‌కు అల్లాఉద్దీన్ దంపతుల రాజీనామా..!

*మహముత్తారం, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

మహముత్తారం మండలం టిఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ అల్లాఉద్దీన్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు బుధవారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని మాదారం సర్పంచ్ అల్లాఉద్దీన్ సతీమణి అజీమాబేగం సైతం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఈమేరకు వారి రాజీనామా ఆమోదం కోసం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజుకు లేఖను పంపినట్లు అల్లాఉద్దీన్ వెల్లడించారు. అల్లాఉద్దీన్ దంపతుల రాజీనామాతో టిఆర్ఎస్ పార్టీలో, మహముత్తారం మండలంలో చర్చనీయాంశంగా మారింది. కాగా మరికొంతమంది టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే పక్క మండలంలో మండల మహిళ నాయకురాలు కూడా రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. టిఆర్ఎస్ పార్టీలో గత కొన్నినాళ్లుగా చేకూరిన వర్గా విబేధాలతో విసుపోయి రాజీనామా చేయడం కొసమెరుపు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కొంతమంది కూడా పార్టీ క్రీయాశీలక కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొనడం లేదని గుబుస్స వ్యక్తం అవుతుంది. ఇప్పటికే స్థానిక ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీపై జోరుగా రాజీనామాల ప్రచారం నెలకొనడం గమనార్హం.






# కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎంపిపి

*మల్హర్‌రావు, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



కళ్యాణలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకున్న మండలంలోని తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, వల్లెంకుంట, కొండంపేట, అన్సాన్‌పల్లి, రుద్రారం, చిన్నతూండ్ల తదితర గ్రామాలకు చెందిన 39మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ చెక్కులను బుధవారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ జివాకర్ రెడ్డి, నాయబ్ తాసీల్దార్ నగునూరి శ్రీనివాస్, ఏఎస్ఓ శివ కుమార్, తాడిచర్ల ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఎం అజయ్ పథకంపై గ్రామ సభ

*మల్హర్‌రావు, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



ప్రధానమంత్రి అనుశక్తి జాతి అభ్యుదయ యోజన పథకం(పిఎం అజయ్) పథకంపై మండలంలోని వల్లెంకుంట గ్రామంలో అధికారులు బుధవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పిఎం అజయ్ పథకానికి జిల్లాలో నాలుగు గ్రామాలు ఎంపిక కాగా అందులో ఒకటి వల్లెంకుంట పంచాయతీ అని అన్నారు. ఈ పథకంలో ఎస్సీ రైతులకు సాయంగా సేద్యపు బావులు, డ్రిప్ ఇరిగేషన్, కాలువల మరలింపు, పూడికతీత, చెక్‌డ్యాంల వంటివి ఉన్నాయని తెలిపారు. పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని విని యోగించుకునే రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఎంపిడిఓ నరసింహ మూర్తి, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎంఏఓ, ఏపిఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ప్రజలు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గురై దుక్కిటెద్దు మృతి

*మహముత్తారం, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

మహముత్తారం మండలకేంద్రానికి చెందిన నాగిడి మహేష్‌కు చెందిన దుక్కిటెద్దు బుధవారం తెల్లవారుజామున పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసుకునే పేద రైతుకు చెందిన దుక్కిటెద్దు పిడుగుపాటుతో మృతి చెందడంతో ఆకుటుంబం కన్నీరు మున్నీరయ్యింది. దుక్కిటెద్దు విలువ సుమారు రూ.40వేల వరకు ఉంటుందని బాధిత రైతు అంచా ప్రాయంగా విలపిస్తూ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధజత రైతుకు నష్ట పరిహారాన్ని అందజేసి ఆదు కోవాలని స్థానికులు కోరుతున్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కేటికే 6వ గనిలో రక్షణ పక్షోత్సవాలు




భూపాలపల్లి, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)
భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో రక్షణ పక్షోత్సవాలను బుధవారం నిర్వహించారు. 53వ రక్షణ వార్షికోత్సవాలను పురస్కరించుకొని స్థానిక కేటికే 6వ గనిలో గ్రూప్ ఆఫ్ ఏజంట్ ఎన్వీరావు అధ్యక్షతన రక్షణ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్షణ అంటే ప్రమాదంను నివారించటంతో పాటు పరిపూర్ణమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ సుఖ సంతోషాలతో జీవించడమే అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలను పాటించాలని సూచించారు. గనులలో రక్షణపై అవగాహన పెంచటం కోసం అనేక చర్యలు చేపడుతున్నప్పటికి ప్రతి ఏటా రక్షణ వారోత్సవాలను నిర్వహించటం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 17 నుండి 28 వరకు భూపాలపల్లి ఏరియాలో వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎస్ఎంపి నియమ నిభందనలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. ప్రతి ఏటా ఆయా గనులలో రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం గనిలోని వివిధ విభాగాల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. తనిఖీ బృందం సభ్యులు కేవీరావు, శ్రీధర్, మురళీకృష్ణ, జివిల్ ప్రసాద్, సిహెచ్ శ్రీనివాసులు, తోట సత్యనారాయణ, అమర్‌నాథ్, గని మేనేజర్ రామ్ భరోస్ మెహతో, సేఫ్టీ ఆఫీసర్ నాగరాజు, ఫిట్ ఇంజనీర్ శ్రీకాంత్, సీనియర్ అండర్ మేనేజర్ మహేందర్, యూనియన్ నాయకులు ఆగయ్య, మొటపలుకుల రమేష్, ఫిట్ సెక్రటరీలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రీజనల్ స్థాయి పోటీలను ప్రారంభించిన జీఎం

భూపాలపల్లి, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)



పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి రీజనల్ స్థాయి హాకీ పోటీలను బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలను జీఎం ప్రారంభించగా ఎస్ఓటుజీఎం విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, క్రీడల గౌరవ కార్యదర్శి రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్శ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ పాక శ్రీనివాస్, కెప్టెన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల సాగుపై అవగాహన

మహాముత్తారం, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)



మహాముత్తారం మండలంలోని గండికామారం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాసంగిలో సాగు చేసే పంటల గూర్చి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గండికామారం రైతులతో వ్యవసాయ విస్తరణాధికారి పుష్పలత మాట్లాడుతూ..పెసర, మినుము, కంది, శనగ, నూనెగింజ పంటలు వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, చిరుధాన్యాలు, కూరగాయాలు సాగు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈఅవగాహన కార్యక్రమంలో సర్పంచ్ నేరేళ్ల రమ, ఉపసర్పంచ్ చంద లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ అరుణ్

పలిమెల, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)
పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామంలో ఎస్ఐ కె.అరుణ్ ఆధ్వర్యంలో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ అరుణ్ గ్రామస్తులతో మాట్లాడుతూ..ప్రభుత్వ చట్టాలకు, విధి విధనాలకు లోబడి ఉండాలని సూచించారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులకు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దని తెలిపారు. మావోయిస్టుల మాటలు నమ్మి మోసపోరాదని తెలిపారు. గ్రామంలో సిసి కెమెరాల వినియోగంపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఒక సిసి కెమెరా నలుగురు పోలీసులు గస్తీ ఉన్నంత సమానమని, నేరస్థులను పట్టించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ అరుణ్ వెంట సివిల్, సిఆర్‌పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.



## పాత కక్షలతో మిర్చి పంట ధ్వంసం

రేగొండ, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)
పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని సాగు చేస్తున్నటువంటి మిర్చి పంటను ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని కోనరావుపేట శివారు కొత్తపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన తిప్పారపు ఆగయ్యకు చెందిన ఇద్దరు కుమారులు రామారావు, శ్రీనివాస్ గత ఐదు సంవత్సరాల క్రితం ఆర్థిక పరిస్థితుల కారణంగా తనకుగల వ్యవసాయ భూమి 20 గుంటల భూమిని తిప్పారపు రామారావుకు విక్రయించారు. తన భూమిని అక్రమంగా సాగు చేసుకుంటున్నారని తిప్పారపు రామారావుపై కోర్టు ద్వారా లీగల్ నోటీస్‌లు పంపించారు. కాగా సోమవారం తిప్పారపు శ్రీనివాస్ సాగు చేస్తున్న మిర్చి పంటను ధ్వంసం చేయగా స్థానిక పోలీసులకు రామారావు పిర్యాదు చేశాడు. ఈమేరకు తిప్పారపు రజిత, శ్రీనివాస్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఆకుల రవీందర్ కోరారు. బుధవారం గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపిటిసి కట్కూరి పద్మ, పంచాయతి కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

## సీఐటియు పోరాటాలతో సీఎంపిఎఫ్ వడ్డీ రేటు సవరింపు

కోల్‌బెల్ట్, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)



సీఐటియు పోరాట కార్యక్రమాల ద్వారా సీఎంపిఎఫ్ వడ్డీ రేటు సవరింపు చేయటం జరిగిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంపేటి రాజయ్య అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో రాజయ్య మాట్లాడారు. సింగరేణి అధికారులకు, ఉద్యోగులకు సీఎంపిఎఫ్ 2018 నుండి 2020 ఆర్థిక సంవత్సరం వరకు 8.5 బదులుగా 8 శాతం మాత్రమే చెల్లించటం వలన లక్షకు 500 నుండి 650 వరకు నష్టపోవటం జరిగిందని, ఇది గమనించిన సీఐటియు పోరాట కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. అంతే కాకుండా రిటైర్ట్ ఉద్యోగులకు కూడా నష్టం జరిగిందని, సీఐటియు ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన నిలబడి పోరాట కార్యక్రమాలు చేపట్టినందున వడ్డీ రేటును సవరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు పృద్వీ, ఏసుబాబు పాల్గొన్నారు.

## సహచరుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహకారం

చిట్యాల, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)



మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కణాల మలహాల్‌రావు అనారోగ్యంతో ఇటీవల మరణించగా తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. 2001 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ. 51 వేలను జమ చేసి మృతుని కుటుంబ సభ్యుల పేరుతో పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసి బుధవారం పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తిరుపతి, రాజగోపాలచారి, సురేష్, సదానందం, కవిత, అనిత, సుదర్శన్, కరుణాకర్, శ్రీనివాసరెడ్డి, బిక్షపతి, రమేష్, రాజు, రాజేశ్వర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, విజేందర్, సురేందర్, పూల్‌సింగ్, నిర్మల, సువర్ణ, రమాదేవి, సుమలత, జ్యోతి, భాగ్యశ్రీ పాల్గొన్నారు.

## కోల రాజీరు మృతికి పలువురి సంతాపం

భూపాలపల్లి, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)
భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని ఫక్కిర్‌గడ్డకు చెందిన సివిల్ కాంట్రాక్టర్ తండ్రి కోల రాజీరు బుధవారం మృతి చెందగా పలువురు ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కోల రాజమల్లు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్ర కుమారస్వామిగౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, గౌడ సంఘం నాయకులు తాటి అశోక్, బుర్ర కోమురయ్య, కక్కెర్ల శ్రీనివాస్, పెరుమాండ్ల తిరుపతి, పట్టణ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, కౌన్సిలర్ ధార పూలమ్మ, ఆకుదారి మమతరాయమల్లు, నాయకులు అశోక్‌గౌడ్, మనోజ్‌గౌడ్, చిదురాల మల్లయ్య, బీమనపల్లి మహేందర్, ఆయుదాల రాంచందర్, మాచర్ల నరసయ్య, పాకాల మొగిలి, దేవర ముత్తు, బట్టు సంపత్ పాల్గొన్నారు.



# ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకోవద్దు

### - నిత్యావసర సరుకుల్లో మోసాలు
### - దుకాణాలను తనిఖీలు చేసిన అధికారులు

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*
కొంతమంది వ్యాపారస్తులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ప్రజలకు సంబంధించిన సరుకులు ఇవ్వడంలో తూకం ద్వారా మోసాలకు



పాల్పడకూడదని అధికారులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వివిధ కిరాణ, ఐరన్, బియ్యం, బేకరి దుకాణాలపై తునికి కొలతల, సివిల్ సప్లై, వినియోగదారుల సంక్షేమ మండలి జిల్లా ఇంచార్జి ఇంజమూరి సుధాకర్, సభ్యులు మైసా శ్రీనివాస్, ఎస్కె జానీలు తనిఖీలు చేసి దుకాణ యజమానులకు మోసాలకు పాల్పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మోసాలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరం

*మహబూబాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*
సమాజంలో ప్రతి ఒక్కరు చిన్నపాటి సరుకుల కోసం కూడా ప్లాస్టిక్ కవర్లను వినియోగించడం వలన ప్రకృతికి ప్రమాదకరమని అందుకు ప్రతి




ఒక్కరు ప్లాస్టిక్ కవర్లను నిషేధించి పేపరు సంచులను వినియోగించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నలంద డిగ్రీ కళాశాల అధా ్యపకులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 మరియు 2 ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ డా॥ మమత, రత్నమాల, వెంకటేశ్వర్లు, రాజేందర్, యుగంధర్, వేణుగోపాల్, మల్లేష్, సుజిత్ రెడ్డి, శశికాంత్, బొందాలు, నరహరి, హాతిరాం, వీరు, సుమలత, సంతోష్, కృష్ణప్రసాద్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*
రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ పబ్లిక్ మరియు ప్రైవేట్ సెక్టార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో గాడిపల్లి శ్యామ్ అధ్యక్షతన సంఘ జిల్లా ప్రథమ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలకమైన రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించే పరిస్థితులలో లేవని, స్వయం ఉపాధి కోసం బ్యాంకులు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల నుండి అప్పులు తెచ్చి వాహనాలను కొనుగోలు చేసి రవాణా రంగంలో పనిచేస్తూ కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, అధ్యక్షులు కుంట ఉపేందర్, కుమ్మరికుంట్ల నాగన్న, రాజమౌళి, అనిల్, ఆజాద్, చందు, రాంబాబు, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.



# పాత పద్ధతిలోనే ప్రమోషన్లు ఇవ్వాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*
ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ల పోస్టుల భర్తీకి ప్రమోషన్లను పాత పద్ధతిలోనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కుంట ఉపేందర్,



అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోతు సరోజనలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో అధికారి నర్మదకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పద్ధతికి భిన్నంగా ఖాళీల భర్తీకి విద్యార్హత పెంచడం వలన మినీ అంగన్వాడీలు, ఆయాలు నష్టపోతున్నారని, ఇలాంటి నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీలత, పాల్గొన్నారు.

# గుండెపోటుతో తహాశీల్దార్ మృతి

### - శోకసంద్రంలో మండల ప్రజలు

*దంతాలపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*
గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎలకతుర్తి మండలంలో తహాశీల్దారుగా విధులు నిర్వహించి సుమారు గత నాలుగు నెలల క్రితం దంతాలపల్లి మండల తహాశీల్దారుగా విధుల్లోకి చేరిన కల్లూరి కిషోర్ కుమార్ (57) బుధవారం హన్మకొండలోని తన నివాసంలో తెల్లవారుజామున గుండె నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలపడంతో వెంటనే వైద్యం కోసం హుటాహుటిన హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్న క్రమంలో గుండెపోటు వచ్చి మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మండల ప్రజలతో పాటు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, బంధు మిత్రులు కన్నీరు మున్నీరయ్యారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*
రైతులు పంటల సాగు సమయంలో వ్యవసాయాధికారుల సలహాలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బి. ఛత్రునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని మాధవాపురం, ఇస్లావత్ తండ, తూర్పు తండ గ్రామాలలో వరి, మిరప, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పంట సాగులో



అధికారుల సలహాలు తీసుకొని సంబంధిత సేంద్రీయ ఎరువులను, ఇతర పంటలకు వచ్చే చీడపురుగుల నివారణ చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తిరుపతి రెడ్డి, ఏఈవో సరిత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*కురవి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*
ఇటీవల కురవి గ్రామ శివారు లింగ్య తండ (బి) గ్రామ పంచాయితీకి చెందిన మాలోత్ సునీల్ మృతిచెందగా బుధవారం మృతుని కుటుంబ సభ్యులను టిపిసిసి కమిటీ సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్ పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని పార్టీలకతీతంగా ప్రజలకు సమస్యలుంటే తన బాధ్యతగా పరిష్కారం చూపుతానన్నారు. మాలోత్ సునీల్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి డివై గిరి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుల మాలోత్ హరిలాల్, మండల నాయకులు శ్యామల శ్రీనివాస్, ఎడ్ల వెంకన్న, లింగ్యా నాయక్, జవహర్ లాల్, మాజీ ఎంపీటీసి లింగ్యా లక్ష్మణ్, స్వామి, రాజారం, చందర్, భాను, అనిల్, మోహన్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# పనులను వేగవంతం చేయాలి

### - డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

*మరిపెడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*
అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతం చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం



మున్సిపాలిటీ కేంద్రంలోని పిహెచ్‌సిని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ దావఖానాభివృద్ధి కొరకు మంజూరైన 22 లక్షల రూపాయలను ప్రాధాన్యత క్రమంలో నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రైవేట్ దావఖానాలకు ధీటుగా ప్రభుత్వ దావఖానాలో సకల సౌకర్యాలతో మెరుగైన సేవలను రోగులకు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ దావఖానాలపై రోగులకు నమ్మకం కల్గించే విధంగా వైద్యులు అందుబాటులో ఉండి సేవలు చేయాలన్నారు. స్థానికంగా లేని వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఏఎన్ఎంలకు, ఆశావర్కర్లకు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి గుగులోతు అరుణ, జెడ్పీటీసి తేజావత్ శారద, వైద్యాధికారి రవి, తొర్రూరు ఉప వైద్యాధికారి మురళీధర్, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### - పిడిఎస్‌యు జిల్లా నాయకులు బానోత్ దేవేందర్

*కురవి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*
ఎన్నో త్యాగాల చరిత్ర కలిగిన పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల గోడపత్రికలను బుధవారం మండల కేంద్రంలో గుండ్రాతిమడుగు, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నందు పిడిఎస్‌యు జిల్లా నాయకులు బానోత్ దేవేందర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ సమసమాజ స్థాపలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న పిడిఎస్‌యుకు ఎన్నో త్యాగాల చరిత్ర ఉందని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పిడిఎస్‌యు నాయకులు కీలకపాత్ర పోషించారని, నేడు స్వరాష్ట్రంలో విద్యకోసం కార్పోరేట్‌కి వ్యతిరేకంగా ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు జార్జిరెడ్డి, జెసిఎస్ ప్రసాద్‌ల జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వచ్చే నెల 4 నుండి 6వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా జరిగే రాష్ట్ర 3వ మహాసభలకు విద్యార్థి లోకమంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, అఖిల్, చరణ్, వర్షిత, నవ్య, స్వప్న, పవన్, జైపాల్, శ్యామలత, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మల్లిఖార్జున్‌ఖర్గే ఎన్నికపట్ల హర్షం

**నెల్లికుదురు,అక్టోబర్ 19,ప్రభాతవార్త**

మల్లిఖార్జున్‌ఖర్గే అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల్లో ఎన్నిక కాడపడం పట్ల నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీనాయక్ హర్షం వ్యక్తం చేశారు.బుధవారం విలేకరులతో మాటా ్లడుతూ.. ..మల్లిఖార్జునఖర్గే భారతదేశానికి చెందిన కాం గ్రేస్‌పార్టీ జాతీయ నాయకుల్లో మచ్చులేని నాయకుల్లో ఒకరన్నారు.గాంధీయేతర వ్యక్తి ఏఐసిసి అధ్యక్షునిగా ఎన్నికావడం,దానిని ఆమోదించడంతో ఖర్గేపై గాంధీ కుటుంబానికి ఉన్న నమ్మకం ఎంత గొప్పదో అర్దమౌతుందన్నారు.ఖర్గే మొట్ట మొదటగా రాజకీయాల్లోకి వచ్చి కర్ణాటక గుల్బర్గా నగర కాంగ్రేస్ అధ్యక్షునిగా,కర్ణాటక పిసిసి అధ్యక్షులుగా,కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీకి వరుసగా 10సార్లు పోటీచేసి 9సార్లు కాంగ్రేస్‌నుండి గెలువడంతోపాటు రాష్ట్రమంత్రిగా,శాశనసభ పక్ష నాయకుడుగా,విపక్ష నేతగా వివిద హోదాల్లో పనిచేసిన చరిత్రకారుడు ఖర్గే అనికొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ రత్తిరాంతతండ,నల్లగుట్టతండ గ్రామపార్టీల అధ్యక్షులు సురేష్‌నాయక్,సురేష్,మండల ఎస్టీసెల్ అధ్యక్షులు బాస్కర్‌నాయక్,ఎల్‌ఎచ్‌పిఎస్ మండల కోఆర్డీనేటర్ దేవేందర్‌నాయక్‌ల తోపాటు పలువురు పాల్గొన్నారు.



## బిసి గణన చేపట్టాలని కోటి ఉత్తరాల కార్యక్రమం

**నెల్లికుదురు,అక్టోబర్ 19,ప్రభాతవార్త**

జనగణనలో బాగంగా బిసి గణన చేపట్టాలని భారత ప్రధానమంత్రికి తెలియచేసెందుకు కోటి ఉత్తరాల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో తాము చేపట్టిన బిసి గణన అంశాన్ని జనాభ గణనలో చేర్చాలనే కార్యక్రమంలో బాగంగా సామాజికవేత్త కూరపాటి వెంకట్ నారాయణ అధ్యక్షతన ప్రధానమంత్రికి ఉత్తరాలు రాయించి పోస్టుబాకు ్సలో వేయించారు.ఈ సందర్భంగా కోటి ఉత్తరాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జాతీయ అవార్డు గ్రహిత డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ....దేశంలో బిసిల లెక్క తెలితేనే రాజ్యాంగ పరంగా మాకు రావాల్సి న హక్కు సంక్రమిస్తుందన్నారు.అందుకే సామాజిక బాద్యతగా, ఉద్యమ రూపంలో ప్రధానమంత్రి దృష్టికి వినయపూర్వకంగా తీసుకుపోయేందుకు దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమం చేపట్టామన్నారు.రాజ్యాంగం ప్రకారం మేము ఎంతో,మాకు అదే రీతిలో హక్కులు కలుగలన్నారు.



## గౌడ హక్కుల కోసం ప్రభుత్వం కృషి చేయాలి

**చిన్నగూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

సమాజంలో కల్లుగీత కార్మికులు అనేక సమస్యలతో ఉన్నారని అలాంటి గౌడ కులస్తులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో జరిగే సంఘం 3వ మహాసభలకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు కొమురెల్లి, సత్యనారాయణ, రమేష్, వెంకన్న, సుధాకర్, ఉప్పలయ్య, మురళి, అశోక్, ప్రశాంత్, పాల్గొన్నారు.



## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద చూపాలి

**గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:**

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు ఆర్యోగానికి మించిన సంపదలేదని, ప్రతి ఒక్కరు పోషకవిలువలున్న ఆహారం తీసుకొని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద చూపాలని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, సీతంపేట సర్పంచ్ బాణోత్ లావణ్య, ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. బుధవారం ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆద్వర్యంలో బిపి, షుగర్ రోగులకు ఎన్‌సిడి మందుల కిట్ అందజేసే కార్యక్రమంలో వారు పాల్గొని వేర్వేరు కార్యక్రమంలో ఆయా సెంటర్లలో రోగులకు అందజేశారు. వారు మాట్లాడుతు దీర్ఘకాలిక వ్యాధులున్న రోగులు వైద్యుల సలహ, సూచనల మేరకు క్రమం తప్పక మందులు తీసుకోవాలన్నారు. సమస్యల పట్ల ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరిష్కరించుకోవాలని, సలహ మేరకు క్రమం తప్పక తగిన వ్యాయామం చేయాలని సూచించారు. మందుల కిట్టులలో నెలకు సరిపడ మందులు ఉంటాయని, ప్రతినెల సెంటర్లకు వెళ్ళి మందులు పొందాలని, ప్రజల ఆరోగ్య సంరక్షణే ద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్ ఇస్మాయిల్‌బేగ్, వార్డు సభ్యులు పల్లెపంగు నాగరాజు, ఏఎన్‌ఎంలు పద్మ, పార్వతి, సడాలి, ఆశాలు, తదితరులున్నారు.



## పోడుసంరక్షణ సదస్సును జయప్రదం చేయండి

**గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:**

ఈనెల 29న కొత్తగూడలో జరిగే పోడు సంరక్షణ జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. బుధవారం పోడుసదస్సును జయప్రదం చేయాలని కోరుతు మండల పరిధి కోట్యానాయక్ తండా, అంజనాపురం, పోచారం, నగరం, బాలాజీతండా, శేరిపుర ం, గ్రామాలలో విస్తృతప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అటవీసంపదను కార్పోరేట్ స ంస్థలకు అప్పజెప్పే కుట్రలకు పూనుకుంటుందన్నారు. రాష్ట్రంలో గిరిజనులు, ఆదివాసీలు, గిరిజనేతరులు యేండ్ల తరబడి పోడును సదును చేసుకొని సాగుచేసుకుంటు కుటుంబాలను పోషించుకుంటున్నారని, హరితాహారం పేరుతో రాష్ట్రప్రభుత్వం భూములను లాక్కోంటు ందన్నారు. ఐక్యపోరాటాలతో భూములను రక్షించుకోవాలని, అటవీసంరక్షణ, పోడుభూముల సాధనకోసం జరిగే జిల్లా స్థాయి సదస్సులో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో లక్ష్మీ, అనసూయ, బుజ్జి, మంగమ్మ, మంగయ్య, మాంగిని, మంగిలాల్, రమేష్, తదితరులున్నారు.



## సిఈఓ పోస్టుకు ధరఖాస్తు చేసుకొండి

**నెల్లికుదురు,అక్టోబర్ 19,ప్రభాతవార్త**

మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెణీ లిమిటెడ్ కొరకు ముఖ్య కార్యనిర ్వహణ అధికారి (సిఈఒ)పోస్టు కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్ధులు ధరఖాస్తు చేసుకోవచ్చునని ఐకేపి ఏపిఎం సంఘం ఉపేందర్ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని మయూరి మండల సమాఖ్య కార్యాలయంలో మహిళారైతుల ఉత్పత్తిదారుల కంపెణి లిమిటెడ్ అధ్యక్ష,కార్యదర్శులు కె రమ,ఎల్ కల్పనలతో కలిసి మాట్లాడుతూ... 35సంవత్స రాలలోపు వయస్సు కలిగి ఉండి,అగ్రికల్చర్ పబ్లిక్ సైన్సు ,పబ్లిక్ కామర్సు డిగ్రీ సమానమైన విద్యార్వతలు కలిగిఉన్న అభ్యర్ధులు ఈనెల 22లోపు తమతమ ధరఖాస్తులను మండల సమాఖ్య కార్యాలయంలో అందచేయాలన్నారు.కాంట్రాక్టు పద్దతిని నియమించపడే ఈ పోస్టుకు గౌరవ వేతనం రూ.15వేలు ఇవ్వడం జరుగుతందన్నారు.

## ఇసుకరీచ్ వివాదంపై మహాజన సభ

**వెంకటాపుర(నూగూరు),అక్టోబర్19,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పాత్రాపురంకి చెందిన సిరివల్లి మహిళ ఇసుక సోసైటీపై వచ్చిన పిర్యాదుల మేరాకు విచారణ జరిపేందుకు గాను భుధవారం నాడు డిసీవో మలోత్ సర్దార్‌సింగ్ మహాజనసభ నిర్వహించారు.ఇసుక రీజ్‌లో వివాదం,పిర్యాదులపై అధికారులు విచారణ జరిపారు కోందరు ఉద్దేశ్యపూర్వకంగానే పిర్యాదు చేశారు అని ఇక్కడ సభ్యుల మద్య ఏటువంటి విభేదాలు లేవని ఇసుకరీజ్ నిర్వహణకు వేంటనే అను మతులు ఇవ్వాలని సభ్యులు అందరు కోరడంతో దీనిపై ఉన్నాతాధికారులుకు నివేదిక సమర్పిస్తాం అని తెలిపారు ఈకార్యక్రమంలో కోమరం ప్రభాకర్,ఇర్ప రాజు సోసైటీ సభ్యులు కారం రాధ గ్రామస్తులు పాల్గోన్నారు.

## సభకు తరలిన కల్లుగీత కార్మికసంఘం నాయకులు

**జనగామ రూరల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:**

కల్లుగీత కార్మికసంఘం ఆధ్వర్యంలో యాదాద్రిలో నిర్వహించిన మూడవ రాష్ట్ర బహిరంగ సభకు జనగామ జిల్లా పసరమడ్ల గ్రామం నుంచి భారీ సంఖ్యలో గీతకార్మికులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో కల్లుగీత కార్మికసంఘం నాయకులు కె.సిద్దయ్య, కె.సంజీవ, ఆంజనేయులు, మైసాగౌడ్, రాజు, చంద్రమౌళి, శంకర్, తదితరులు ఉన్నారు.

## జాతీయ ఫైలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు

**మహబూబాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

నేటి నుండి ఈ నెల 22 వరకు జాతీయ ఫైలేరియా (బోదకాలు) వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్యారోగ్య అధికారి హరీష్ రాజ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమాలను వైద్య సిబ్బందితో పాటు ప్రజలు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా కార్యక్రమం

కొడిమ్యాల ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో క్లీన్ ఇండియా కార్యక్రమంను ప్రిన్సిపాల్ ఎం. సంజీవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుండాలని సూచించారు. తరువాత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బస్టాండ్ ఆవరణలోని ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలను, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచినారు. షాపు యజమానులకు ప్లాస్టిక్ వ్యర్థాలవల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ పి. తిరుపతి, అధ్యాపకులు ఇందుర, బాలకృష్ణరెడ్డి, నర్సయ్య, జయపాల్‌రెడ్డి, సుమన్, ప్రభాకర్, భాస్కర్, అనిల్‌కుమార్, జయశీల, ప్రవీన్, బాలాజీసింగ్, ఆఫీస్ సిబ్బంది రవీందర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు బివైఎం రాష్ట్ర అధ్యక్షుడిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### -ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరేళ్ళ శ్రీధర్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



వేములవాడ పోలీస్‌స్టేషన్ ముందు బివైఎం రాష్ట్ర అధ్యక్షుడు దయ్య రఘువీర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్టట కార్యదర్శి నేరేళ్ళ శ్రీధర్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి కేసు నమోదు చేయడం పట్ల పోలీస్ స్టేషన్‌లో అధికారులతో మాట్లాడి వస్తుండగా దయ్య రఘువీర్‌పై దాడి చేయడం చాలా దారుణమని దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్‌లు, అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.

## అంతర్జాతీయ యోగా పోటీకి స్వరూపిని ఎంపిక

### - అభినందించిన ప్రిన్సిపల్ జావిద్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని టిఎస్ మోడల్ స్కూల్‌లో సిఈసి మొదటి సంవత్సరం చదువుతున్న బసంత నగర్ గ్రామానికి చెందిన జి. స్వరూపిని 2023, 2024 సంవత్స రానికి గాను అండర్ - 14, 16 సంవత్స రాల వయసు గల వారికి ఇటీవల ఒరిస్సాలో జరిగిన జాతీయ యోగ పోటీలు నిర్వహించగా జి. స్వరూపిని అంతర్జాతీయ యోగా పోటీలకు సెలెక్ట్ కావడంతో మోడల్ స్కూల్ యోగాలో జాతీయ స్థాయిలో పేరు తేవడంతో హర్షం వ్యక్తం చేసి ప్రిన్సిపల్ ఎండి. జావిద్ ఉపాధ్యాయ బృందం స్వరూపిణిని అభినందించారు.

## మల్లిఖార్జున్ ఖార్గే ఎన్నికపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

కొడిమ్యాల ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలో ఇటీవల అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు జరుగగా సీనియర్ రాజకీయ నాయకులు గతంలో పార్లమెంట్ ఉభయ సభలలో ప్రతిపక్ష నాయకుడిగా, కేంద్ర మంత్రిగా, 9 సార్లు కర్ణాటకరాష్ట్ర ఎమ్మెల్యేగా, సేవలందించిన దళిత నేత రాజ్యసభ సభ్యులు శ్రీమల్లిఖార్జున్ ఖార్గే ఎన్నిక ఐన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి మేడిపెల్లి సత్యం ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకొన్నారు. ఆయన మాట్లాడుతూ దళిత నేతకి కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమింపబడటం హర్షించ దగ్గ విషయం అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు దళితుల అభివృద్ధికి పాటు పడు తుందని చెప్పడానికి ఇది నిదర్శనం అని మల్లిఖార్జున్ ఖార్గే నేతృత్వంలో రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ గోగూరి మహిపాల్‌రాడ్డి, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రమోహన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, బండి లక్ష్మిరాజం, నల్లవెల్లి రవీందర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ముత్యం శంకర్‌గౌడ్, మండల అధ్యక్షులు గాజుల అజయ్‌గౌడ్, వెంకీ సోమా, బత్తిని అనిల్, అక్రమ్, మొగిలి నవీన్, అజార్, రాపర్తి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పలు అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ కేంద్రంలోని మోతె చెరువు వద్ద ఓపెన్ జిమ్,సిసి రోడ్డ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అభివృద్ధి పనులను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.చైర్‌పర్సన్ మాట్లాడుతూ మోతె చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద రూ.12.00 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ పనులు చెరువుల అభివృద్ధి కోసం మూడు కోట్ల రూపాయలతో కండ్లపల్లి చింతకుంట మోతె చెరువుల కోసం ప్రభుత్వం నిధులు సమకూర్చినట్టు తెలిపారు.మోతె చింతకుంట ఎస్‌కెఎన్ఆర్ వద్ద ఓపెన్ జిమ్‌లతో పాటు స్టేడియంలో మహిళల కోసం మహిళ జిమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జంబి గద్దె వద్ద డ్రైనేజి నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరలోనే పనులు పూర్తి చెయ్యాలని అధికారులను,కాంట్రాక్టర్లును ఆదేశించారు.వీరితో పాటు కౌన్సిలర్ క్యాదాసు నవీన్,మున్సిపల్ డివై ఈఈ రాజేశ్వర్,ఎఈ అనిల్,వర్క్ ఇన్స్‌పెక్టర్లు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ నాయకుల చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ సతీమణి అరుణ సమక్షంలో చౌటుప్పల్ మున్సిపల్ 10వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజిదాసు,వారి అనుచరులు బుధవారం కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్ పార్టీలో చేరగా,వారిని పార్టీ కండువా కప్పి టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## జాబితాపూర్ పాఠశాలకు వంట పాత్రల వితరణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జాబితాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కావలసిన రూ.12 వేల విలువగల వంట పాత్రలు గ్రామ సర్పంచ్ అంకం మమత-సతీష్ అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిత్తారి స్వప్న-శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినరసింహారావు, మల్లారెడ్డిలు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలకొక పారిశుద్ధ్య కార్మికున్ని నియమించాలి

### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రతి పాఠశాలకు ఒక పారిశుద్ధ్య కార్మికున్ని వెంటనే నియమించాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సారంగాపూర్ మండలంలోని పలు ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల ఎస్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం శంకర్ మాట్లాడుతూ ప్రతి ఇతర కార్యాలయాలకు ఒక అటెండర్ను,ఒక పారిశుద్ధ్య కార్మికున్ని నియమిస్తున్న ప్రభుత్వం కేవలం పాఠశాలలకు మాత్రం నియమించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఉపాధ్యాయ పదోన్నతులు,బదిలీలు చేపట్టాలని కోరారు.ఉపాధ్యాయులను తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్న 317 జీవో అప్పీల్లను వెంటనే పరిష్కరించి తగు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్,మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నరేష్,బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 8 సంవత్సరాల బాబుకి ప్రాణదానం చేసిన జగిత్యాల జిల్లా జైలర్ మొగిలేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మాత-శిశు హాస్పిటల్‌లో సుబాన్ అనే 8 సంవత్సరాల పేషెంట్‌కు ఓ-పాసిటివ్ ప్లేట్‌లేట్స్ అత్యవసరం అని డాక్టర్లు సూచించారు.ఈ విషయం తెలిసిన వెంటనే భారతి బ్లడ్ బ్యాంక్ టెక్నిషియన్ మహ్మద్ బాబుజాన్ బాయ్ దృష్టికి తీసుకురాగా జగిత్యాల జిల్లా జైలర్ ఇప్పటికి చాలా సార్లు అత్యవసర సమయంలో రక్తదానం చేసిన జగిత్యాల జిల్లా జైలర్ మొగిలేష్‌ని ఓ-పాసిటివ్ ప్లేట్‌లేట్స్ డొనేషన్ చేయమని అడగ్గానే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టెస్ట్ చేసుకొని మొదటిసారిగా ప్లేట్‌లేట్స్ దానం చేసి ప్రాణదాతగా నిలిచారు.ఒక నిండు ప్రాణంను కాపాడిన మొగిలేష్‌ను తన మిత్రబృందంతో పాటు సామాజిక సేవకులు మహ్మద్ బాబుజాన్ బాయ్,అబ్దుల్ రషీద్,అమీర్‌బాయ్ మాన్సూర్ బాయ్,చింత సుధీర్,ముస్తాక్ అహ్మద్ మున్ను ఉదయ్ నేతలు అభినందించారు.

# చెత్తను వేరు చేయడంలో నగర వాసుల భాగస్వామ్యం

## సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ... వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీడీఎంఏ



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

తడి పొడి చెత్తను వేరు చేయడంలో నగర వాసులను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందని సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. బుధవారం రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమీషనర్లు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ అంశాలపై సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ టీఎస్ బీపాస్‌లో 110 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ బస్తీ దవఖానాల ఏర్పాటు, వైకుంఠధామాలు, నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, మోడల్ ధోబీ ఘాట్ల ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో చెత్తను వేరుచేసి అందచేయడంలో నగరవాసులు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని, మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో చెత్తను వేరు చేయడంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పిల్లల్లో అవగాహణ కలిగించడానికి డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, పాఠశాల గోడలపై చెత్తను వేరు చేసి అందించే పెయింటింగ్‌లను వేయించాలని, నగరంలోని పాఠశాల స్థాయి పిల్లలు, డాక్టర్లు, ఇంజనీర్లచే తడి, పొడి చెత్తకు సంబంధించి షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించి సూచించిన సైట్‌లో పొందుపర్చాలని, హరితహారంకు సంబంధించి ఇప్పటినుంచే మొక్కలు పెంచడంలో భాగంగా నర్సరీలలో మట్టిని, వివిధ పరిమాణాల్లో కవర్లను సేకరించుకుని సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఉప కమీషనర్లు అనిసుర్ రషీద్, శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సెక్రటరీ విజయలక్ష్మి, బయాలజిస్ట్ మాధవరెడ్డి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ డీసీపీ ప్రకాష్ రెడ్డి, డీఎంసీలు రజిత రాణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాద్దాం

## ప్రిన్సిపల్ భగద్ఘీత



**ఏటూరు నాగారం,అక్టోబరన 19,ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగద్ఘీత అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినీ, విద్యార్థులు , కళాశాల అధ్యాపక బృంధం సంయుక్తంగా కళాశాల ఆవరణలో మరియు రైతు వేధిక, సీమీప అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను స్వీకరించి గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోవిందుల వెంకటేష్, అధ్యాపకులు రాజేంద్ర ప్రసాద్, పవణ్ రాజ్,, అనీల్ కమార్, వెంకటేశ్వర్లు, భిక్షం, శంకర్, నరేష్, ఉపేందర్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయి

**గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:**

క్రీడలు క్రీడాకారులలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాక స్నేహభావం పెరగడానికి మరింత దోహదపడుతాయని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తహశీల్దార్ ఈ.రాము, ఎస్సై బాణోత్ వెంకన్న అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు బుధవారం ఎస్సై బాణోత్ వెంకన్న ఆధ్వర్యంలో మండల పరిధిలో మర్రిగూడెంలోని మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రారంభించారు. ఈసందర ్భంగా క్రీడాకారుల పరిచయం, జడ్పిటిసి క్రీడాకారులతో కబడ్డీ ఆటలను ఆడీ ప్రోత్సహించారు. మండల, గ్రామీణ స్థాయి క్రీడలలో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రీడాపోటీలలో ఉత్సాహంగా క్రీడాకారులు పాల్గొనడం అభినందించారు. యువత చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధచూపాలన్నారు. యువత స్మార్ట్‌ఫోన్ మోజులో పడిపోతు భవిష్యత్ లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేస్తు జీవితాన్ని అంధకారంలోకి నెట్టబడుతున్నారని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీరదారుఢ్యం మెరుగుపడుతుందని అన్నారు. గెలుపొందిన టీంలకు బహుమతులు ప్రధానం చేయడమే కాక జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఎస్సై అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మాళోత్ శాంతికుమార్, ఆలయ కమిటి ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్ తెలంగాణ యాదవమహాసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు, మల్లిబాబు, భూక్య రాంసింగ్, రాజు, చంటి, పోలీస్‌సిబ్బంది, పిఈటిలు, క్రీడాకారులు, తదితరులున్నారు.



# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రొడ్డు మరమత్తు



**నెల్లికుదురు,అక్టోబర్ 19,ప్రభాతవార్త**

మండలంలోని కాచికల్ నుండి ఎర్రబెల్లిగూడెం రొడ్డువరకు స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు గ్రానైట్ వారి సహాకారంతో ప్రజల సౌకర్యం కొసం రొడ్డు మరమత్తు పనులు చేపట్టినట్లు ఎర్రబెల్లిగూడెం ఎంపిటీసి,మండల ఎంపిటీసి ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్ తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...కాచికల్ నుండి ఎర్రబెల్లిగూడెం రొడ్డువరకు రోడ్డు పరిస్థితి అద్వానంగా ఉండటంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా తక్షణమే స్పందించిన ఎమ్మెలే య సూచనల మేరకు ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలత్తెకుండ మిడ్‌డెస్టు గ్రానైట్ సహాకారంతో దాదాపు 5కిలోమిటర్ల రోడ్డుకు మరమత్తులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించిన స్థానిక ఎమ్మెల్యేకు ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెరాస ఎర్రబెల్లిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు భూముల శ్రీనివాస్,గ్రానైట్ మేనేజర్ అశోక్‌నంద్రు,అసిస్టెంట్ మేనేజర్ నిఖిల్,తోపాటు సింహాద్రి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలను సందర్శించిన నోడల్ అధికారి



**చెన్నారావుపేట అక్టోబర్ 19 ప్రభాతవార్త**

మండల నోడల్ అధికారి సుజన్ తేజ మండలంలోని పలు పాఠశాలలను బుధవారం సందర్శించారు.ఈ మేరకు మండలంలోని లింగాపురం, కోనాపురం పాఠశాలలకు వెళ్లి అధికారులు తమ రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే మధ్యాహ్నబోజనం నిర్వహణ ఎలాచేస్తున్నారని తెలుసుకున్నారు. కాగా మన ఊరు మనబడి అభివృద్ధి పనులు ఎలాజరుగుతున్నాయో స్వయంగ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలని సూచించారు.పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.విద్యార్థులకు యునీఫామ్ అందిచి పదోతరగతి విద్యార్థులకోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు రవీందర్,ఆంజనేయులు,ఎస్ఎంఎస్ చైర్మన్ సురేష్,సీఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేయూ రిజిస్ట్రార్



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 19, ప్రభాతవార్త:**

హన్మకొండ సుబేదారిలోని కేయూ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను బుధవారం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వెంకట్రామరెడ్డి సందర్శించారు. కళాశాలలో ఆర్ట్స్, సోషల్‌సైన్స్, కామర్స్, సైన్స్ విభాగాలలో తరగతుల నిర్వహణ విధానం పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రిజిస్ట్రార్ వెంట్రామరెడ్డి మాట్లాడుతూ 2022-23విద్యాసంవత్సరానికి గాను మొదటి సంవత్సరం బీఏ,బీకాం, బీఎస్సీ కోర్సులలో అడ్మిషన్‌ప్రక్రియ విధానం ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో విద్యార్థుల మౌళిక వసతుల కల్పన, క్లస్టర్ నిర్వహణ విధానం, ఇంకా ఉన్న సీట్ల భర్తీవిషయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. కళాశాలలో తరగతిబోధన, విద్యార్థులకు ప్రయోగశాల నిర్వహణ, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణ విధానం బాగా ఉందని విద్యార్థుల హాజరు శాతం ఆశించిన మేర ఉందన్నారు. బోధన బోధనేతర సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్ట్రార్‌కిష్టయ్య, అధ్యాపకులు డాక్టర్ నాగయ్య, డాక్టర్ పుల్ల రమేష్, కళాశాల పౌరసంబంధాల అధికారి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

# కేయూలో ప్రీ రిపబ్లిక్‌డే ఎంపికలు..

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 19, ప్రభాతవార్త:**

కేయూ ప్రాంగణంలో ప్రీ రిపబ్లిక్‌డే ఎంపికలు జరిగినట్లు విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని మొత్తం 11జిల్లాల నుంచి 150మంది వాలంటీర్లు పాల్గొనగా ముగ్గురు మహిళల వాలంటీర్లు, ముగ్గురు పురుష వాలంటీర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరు నవంబర్‌లో గుజరాత్ రాష్ట్రంలో జరుగు శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో జాతీయ సేవాపథకం సమన్వయ అధికారి డాక్టర్ ఈసం నారాయణ, యూత్ ఆఫీసర్ సంజయ్, సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దూరవిద్య డిగ్రీ పరీక్షలో 13మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 19, ప్రభాతవార్త:**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో ఏడుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో కాగజ్‌నగర్‌లో ముగ్గురు, నల్గొండలో ఒకరు, మహిళా కళాశాల సుబేదారిలో ముగ్గురు, భూపాలపల్లిలో ఆరుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.